# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 01, మార్చి 2023 | 16 పేజీలు




## వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

వన్యప్రాణి చుట్టూ ఏకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేయాలి

నల్లగొండ కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

2లో...





## విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు..

# చర్యలు

**మెడికల్ కళాశాలల్లో కౌన్సిలింగ్ కేంద్రాలు**

**ఆదేశాలు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ**

**యోగా తప్పనిసరి అంటున్న కేంద్ర ప్రభుత్వం**

నడిగూడెం, ప్రభాతవార్త

తల్లిదండ్రులు తమ పిల్లలపై కొండంత ఆశలు పెట్టుకోవడం సహజం. నవ మాసాలు మోసి జన్మనిచ్చి నిరంతరం శ్రమించి జీవితంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని తల్లి దండ్రులు పిల్లలను చదివిస్తారు. తమ పిల్లలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించాలని, సమాజంలో మంచి స్థాయిలో పిల్లలు ఉండాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే పిల్లలు అడిగిందే తడవుగా కావాల్సినవన్నీ సమకూర్చుతూ పిల్లలు ఎక్కడా ఇబ్బందులు పడవద్దని తల్లిదండ్రులు భావిస్తారు. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. ఈ నేపథ్యంలో అనుకోని సంఘటనలకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతం. ఆవేశం కట్టలు తెంచుకుంటుంది. కడుపుకోత, కన్నీరు దు:ఖాన్ని మిగిలిస్తుంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా

2 లో..

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్

2లో...



నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో ఫిబ్రవరి నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 1188 మంది మద్యం సేవించి

## 53 ఏళ్ల.. జ్ఞాపకాలను స్మరిస్తూ..

**మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు**

**హోదాను మరిచి విద్యార్థిగా మారిన గుత్తా**

**నాటి గురువులకు సన్మానం...సహచరులకు కానుక ఇచ్చిన మండలి ఛైర్మన్**

**మృతి చెందిన మిత్రుల కుటుంబాలకు గుత్తా చేయూత**



2లో...



## అన్నదాతల పరేషాన్

**ప్రకటించని పవర్ షెడ్యూల్**


**తరుచూ ట్రిప్ అవుతున్న విద్యుత్ సరఫరా**

**చేతులెత్తేస్తున్న విద్యుత్ ఉన్నతాధికారులు**

**బీటలు పడుతున్న పొలాలు**

గుండాల ప్రభాతవార్త: వేళాపాళ లేని విద్యుత్ కోతలతో పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నాయి. పవర్ షెడ్యూల్ ప్రకటించకుండా ఏకంగా విద్యుత్ పంప్ సెట్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించేందుకు సన్నద్ధం కావడంతో రైతుల నుంచి తీవ్ర ప్రతి ఘటలు ఎదురవుతున్నాయి. ఇటువంటి తరుణంలో మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందనంగా ఆటోమేటిక్ స్టార్ట్‌లను తొలగించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల వేళాపాళ లేని విద్యుత్ కోతలతో చిరు పొట్ట దశకు వచ్చిన పచ్చని పంటపొలాలు పగుళ్లు పడుతున్నాయి. ఇటువంటి తరుణంలో కంటిమీద కునుకు పాటు లేకుండా బక్కచిక్కిన బక్కరైతులు వ్యవసాయ బోరుబావుల వద్ద జాగారాలు ఉంటూ పంటలను కాపాడుకుంటున్నారు.

2లో...



## విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇంజనీరింగ్, డిగ్రీ, మెడికల్ కళాశాలల్లో జరుగుతున్న సంఘటనలు విద్యార్థుల ఆత్మహత్యల పరంపర తల్లిదండ్రులకు శోకాన్ని, కడుపుకోతను మిగులుస్తుంది. మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య అనంతరం రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతే కాకుండా అక్కడక్కడా విద్యార్థులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు అనేక కారణాలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తల్లిదండ్రులతో పాటు మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. స ంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. ముందుగా మూలాలను గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చట్టాలు, నిర్ణయాలు ఉండాలని, వాటిని సమర్థవంతంగా అమలు పరచాలని అభిప్రాయపడుతున్నారు. విద్యాపరంగా కూడా ఒకవైపు ఇంజనీరింగ్, మరో వైపు మెడికల్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. పలు చోట్ల వేధింపులు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్ ించింది. అందుకే మరో అడుగు ముందుకేసి వైద్య ఆరోగ్యశాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో వెంటనే కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఒత్తిడి సమస్యతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, విద్యార్థుల నుండి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సదరు ఆదేశాల్లో పేర్కొంది. అంతే కాకుండా వచ్చిన ఫిర్యాధులను తమకు పంపాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. సమస్యల పరిష్కారానికి ఏ చర్యలు తీసుకున్నారో తెలియజేయాలి. విద్యార్థుల జాబ్ చార్టు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పూర్తి స్థాయి సమాచారం పంపాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. వేధింపులకు పాల్పడుతున్న సీనియర్ల వివరాలను కూడా సేకరించి తెలియజేయాలని ప్రభుత్ వం నిర్ణయించింది. ముందు జాగ్రత్తగా 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఆపదలో ఉన్న వారు హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. మెడికల్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ మెడికల్ కమీషన్(ఎన్ఎంసి) కూడా ఆత్మహత్యలను నివారించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకు ంటుంది. ఇదిలా ఉండగా విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్ వం ఆదేశించింది. విద్యార్థులు రోజూ యోగా చేస్తే ఒత్తిడి నుండి బయటపడవచ్చని కేంద్ర ప్రభుత్వం సదరు ఆదేశాల్లో పేర్కొంది. ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఒత్తిడిని తట్టుకునేలా చర్యలు చేపడుతున్నారు. జాతీయ వైద్య కమీషన్ కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా విద్యార్థుల్లో నైతిక బలం, శక్తిని ఇచ్చేందుకు ప్రయత్నించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆత్మహత్యల నివారణకై ఉద్యమం జరగాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆత ్మహత్యల ఘటనలకు మూలాలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

**సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



యువత క్షణికావేశాలు, భావోద్వేగాలు, తీవ్రమైన ఆలోచనలు, మానసిక ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కొని జీవితంలో ఎలా ముందుకు సాగాలో నేటి యువతరం నేర్చుకోవాలి. కారణం ఏదైనా, కారణం ఎవరైనా ఆత ్మహత్య చేసుకోవడంతో సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులను కోల్పోతాం. ఆత ్మహత్యలకు పాల్పడే వారు కుటుంబ సభ్యులకు అంతులేని జీవిత కాలపు విషాదాన్ని ఇవ ్వడం ఏమంత న్యాయం. కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తూ జీవితంలో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ప్రతి ఒక్కరు పిల్లలను ఆ దిశగా ప్రేరేపించి ముందుకు నడిపించాలి. హాస్టళ్ల, కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు మానసిక ఒత్తిడి నివారణకు నిత్యం స్నేహితులతో తమ అభిప్రాయాలను పంచుకోవాలి. తల్లిదండ్రులకు కళాశాలల్లో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు చర్చించాలి. మరీ అవసరమైతే తల్లిద ండ్రులు వారి పిల్లలను కౌన్సిలింగ్ నిమిత్తం మానసిక వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లాలి.

## వన్యప్రాణుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నాగార్జునసాగర్ వన్యప్రాణి డివిజన్ చుట్టూ ఏకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు నోటీస్ చేసేందుకు ప్రతిపాదనలు కేంద్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డుకు పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన అటవీశాఖ వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటి సమావేశం జరిపి ఎకోసెన్సిటివ్ జోన్ ప్రతిపాదనపై చర్చించారు. డి.ఎఫ్.ఓ రాంబాబు మాట్లాడుతూ జాతీయ వన్యప్రాణుల బోర్డు 21 జనవరి 2002న నిర్వహించిన సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ వ్యూహం 2002 రూపొందించినట్లు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 3(వి), పర్యావరణ రక్షణ నిబంధనలు రూల్ 5ననుసరించి జాతీయ పార్కులు, వన్యప్రాణుల అభయారణ్యాల పరిధిలో 10 కి.మీ పరిధిలో వచ్చే భూభాగం ఏకోసెన్సిటివ్ జోన్‌గా నోటిపై చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఏకోసెన్సిటివ్ జోన్‌లో మానవ నివాసిత పట్టణంలు, అభివృద్ధి పనులు చేపట్టవలసి వున్నందున రాష్ట్రాల అభ్యర్థన మేరకు జాతీయ వన్యప్రాణుల బోర్డ్ 27 మే 2005న ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటు, ప్రత్యేక కార్యకలాపాలు నియంత్రణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 9 ఫిబ్రవరి 2011 మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. పై ఆదేశాల నుగుణంగా తెలంగాణ ప్రభుత్వం 13 మార్చి 2012నజిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాతీయ పార్కులు, అభయారణ్యాలు చుట్టూ వన్యప్రాణుల రక్షణ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అంచనా వేసి ఎంత మేర ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేయాలి అన్న అంశంపై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 2012లో ఆగస్టులో నాగార్జున సాగర్ డివిజనల్ అటవీ అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌చుట్టు 1 కి.మీ పరిధిలో 36 గ్రామాలు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డి.ఎఫ్.ఓ రాంబాబు,పరిశ్రమలశాఖ జి.యం.కోటేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ జెడి.సుచరిత, గనులశాఖ ఏ.డి వెంకటేశ్వర్‌రావు, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. శ్రీనివాస్ డివిజినల్ పంచా యితి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 53 ఏళ్ల.. జ్ఞాపకాలను స్మరిస్తూ..

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

యాభై మూడేళ్ల కిందట ఒకే తరగతిలో కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969–70 సంవత్సరంలో పదవ తరగతిలో విద్యనభ్యసించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, తోటి పూర్వ విద్యార్థులు మంగళవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వగృహంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యా యులు అంజిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు జయరావు కిష్టయ్య, హిందీ ఉపాధ్యాయులు బైరు అంజయ్యలకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి దుస్తులను కానుకగా అందజేశారు. దూర ప్రాంతాల్లో ఉన్న, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై 53 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. ప్రస్తుత హోదాను తెలుపు కుంటూ గుర్తులతో ముచ్చటించారు. ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ బాల్య స్నేహితుల కలయికతో ఆనందంగా గడిపారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తోటి సహచర మి త్రుల కోసం తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన దుస్తులను కానుకగా అంద జేశారు. అలాగే మృతి చెందిన ముగ్గురు బాల్య స్నేహితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పలు అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజకీయ జీవి తం ప్రారంభించి ఎన్నో రాజ్యాంగ పదవులు చేపట్టానని, ప్రస్తుతం శాసన మండలి చైర్మన్ పదవిలో కొనసాగుతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య ంగా ఉండాలని, సంతోషకరమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు పంతంగి రవి కుమార్, శీలా రాజయ్య, వేలుపల్లి శంకరయ్య, నాంపల్లి జనార్దన్, శివకోటి రంగయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, పొద్దుటూరు రవిశంకర్, రాంరెడ్డి, మాధవదాసు, అంజయ్య, శేఖర్‌రెడ్డి, దామోదర్, నయాంపాషా, మహబూబ్ షరీఫ్, ముత్యంరెడ్డి, యాదిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగయ్య, ఆదిరెడ్డి, లక్ష్మణ్, కిషన్, ఉపేందర్, మహాలింగం, రఘు రాంరెడ్డి, రామచంద్రారెడ్డి, అంజయ్య, సుదర్శన్, శేఖర్, భిక్షపతి, ప్రమీల, భారతమ్మ, సుజాత, మదనయ్య, పాందరయ్య, మాధవరావు, కనకతార, సత్యవతి పాల్గొన్నారు.




## అన్నదాతల పరేషాన్

(మొదటి పేజీ తరువాయి..)

వాస్తవంగా గత 15 రోజులుగా విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొనడంతో వ్యవసాయ రైతంగం తీవ్రయోమయానికి గురవుతున్నారు. ప్రధానంగా గుండాల మండలంలోని వంగాల, తుర్కల షాపురం, మరిపడిగ, సీతారాంపురం, బ్రహ్మణపల్లి, సుద్దాల, అనంతారం, నూనెగూడెం, బండ కొత్తపల్లి గ్రామాల రైతులు ట్రాన్స్ ఫార్మర్లపై ఓవర్ సమస్య వెంటాడుతుంది. ఫలితంగా విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతుంది. ఈ సమస్య నుండి గట్టెక్కడానికి రైతులు పంపుసెట్ల వద్దనే కంటిమీద కునుకు పాటు లేకుండా ఉంటూ నీటి సరఫరాను పంట పొలాలకు పెడుతున్నారు. ప్రభుత్వం రాత్రికి రాత్రే పంపుసెట్లకున్న ఆటోమేటిక్ స్టార్టలను తక్షణమే తొలగించేయాలనే ఆదేశాలు జారీ కావడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు సైతం రైతుల వద్దకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్ర భయాందోళన గురవుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ బావుల్లో భూగర్భజలాల అడుగంటిపోయి పాతాళానికి పడ్డాయి. బోరు బావులు సైతం సాగునీరు లేక అనేక గ్రామాల్లో ఒట్టిపోతున్నాయి. ఇటువంటి తరుణంలో వ్యవసాయ రైతంగానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాల్సిన అధికారులే ఆటోమేటికన స్టాటర్లను తొలగించేదుకు కింది స్థాయి సిబ్బందిని రైతులపై ఉసిగొలుపుతున్నారు. ప్రభుత్వం పవర్ షెడ్యూల్ ప్రకటించకుండా గ్రామాల్లోకి వచ్చి ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించేందుకు కనీసం అవగాహన కల్పించడానికి ఎలా వెళ్లాలని ఆందోళనకు గురవుతున్నారు.

## మార్చి 16 నుండి ప్లాట్ల వేలం

**ప్రీబిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్**

నల్లగొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గల రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లో మిగిలిన ఓపెన్ ప్లాట్లు, పాక్షిక గృనిర్మాణాల కు మార్చి 16,17,18 తేదీలలో నాల్గవ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.దీనికి సంబంధించిన మొదటి ప్రీబిడ్ సమావేశాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మార్చి10న రెండవ ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం 16 నుండి వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.గత మూడు విడతలలో ఉత్సాహిక ప్రజలు, ఉద్యోగుల నుండి మంచి స్పందన వచ్చిందని, పెద్ద సంఖ్యలో ప్లాట్లు కొనుగోలు చేశారని ఆయన అన్నారు.ఇక్కడ ప్రభుత్వమే రోడ్లు, డ్రైనేజీలు వసతులు కల్పించన్నుట్లు ఆయన వెల్లడించారు.నాల్గవ విడతలో మొత్తం 253 పాక్షి గృహాలు, 133 ప్లాట్లు వేలానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు టౌన్ సందర్శనకు రాజీవ్ స్వగృహ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ను చరవాణి సంఖ్య 9154339209పై సంప్రదించాలని ఆయన కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా, భాస్కర్ రావులు, గృహ నిర్మాణ పిడి రాజ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

వాహనాలు నడుపుతూ పట్టుబడగా వీరిలో 453 మందిని కోర్టులో హాజరుపర్చగా 21 మందికి ఒక రోజు, 8 మందికి రెండు రోజులు, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష, జరిమానా వేస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. ఫిబ్రవరిలో మొత్తం 1188 కేసులు నమోదు కాగా రూ. 178830 జరిమానా విధించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహ న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మైనర్లు వాహనాలు న డుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులదే బాధ్యతని హెచ్చరించారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యార్థులు చిన్ననాటి నుండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ఆర్డీవో వెంకారెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పుస్తక పఠనం వలన జీవితంలో విజయం సాధించవచ్చున్నారు. అనం తరం విద్యార్థులు తయారు చేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను పరిశీలి ంచి వారి నుంచి ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నారు. అనం తరం విద్యార్థులను అభినందించారు. ప్రయోగాత్మకంగా విద్యాబోధన జరిగి నపుడే విద్యార్థులకుసులువుగా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, ఇన్‌ఛార్జులు ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, సౌజన్య, సంధ ్య, ఏవో వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణ ంలోని శ్రీనివాస్‌నగర్‌లో జరిగిన ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తుందన్నారు. గ్రామపంచాయితీలు, స్థానిక సంస్థలలో కేవలం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు, సీసీ రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామాలు కేంద్ర నిధులతో ఏర్పాటు అవుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కరోనా సమయంలో పేదలందరికీ కడుపు నిండేలా ఉచిత రేషన్ అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. శక్తి కేంద్రం ఇంచార్జి కొండ్లే రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు గొర్రె సతీష్, గడ్డం శ్రీనివాస్, నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, ఒరుగంటి పురుషోత్తం, దుగ్గి వెంకటేష్, మునగ నరేష్, చల్లా వెంకటకృష్ణ, పోలా సురేష్, కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి పెరుగుతున్న ఆదరణ

నడిగూడెం, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరుగుతుందని, జరగబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని బృందావనపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో మంగళవారం జరిగిన శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరావు, లతీఫ్, మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, రవి, ఆనంద్ కుమార్, లక్ష్మీకాంత్, అనిల్‌కుమార్, పరబ్రహ్మాచారి, బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలభివృద్ధి

మునగాల, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తాడ్వాయి తండాలో మంగళవారం ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. 51, 52, 53, 54 బూత్‌లకు స ంబంధించి శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన మాట్లాడుతూ గ్రామాల్లోని పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి జరగబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి స ంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయా లన్నారు. అనంతరం వరంగల్ మెడికల్ కళాశాల విద్యార్థిని ప్రీతినాయక్ మృతికి కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు. శక్తి కేంద్రం ఇంచార్జి రణబోతు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, కొలిశెట్టి సత్య నారాయణ, దడవాయి సందీప్, భూక్యా కపిల్, బానోతు ధర్మ తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్‌లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నడిగూడెం, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, రేణుక, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ప్రాధాన్యత పెరుగు తున్నందున అందుకు అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన సివి రామన్ ఆసియా ఖండ ంలోనే మొదటి వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని భౌతిక శాస్త్రవేత్తలుగా తయారు కావాలన్నారు. ఈ



సందర ్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు. విద్యార్థులను అభి నందించారు. రామాపురం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ ంలో ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ సులోచన ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సిరిపురం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం స ందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రజిని, వసంత, సుహాసిని, సునీత, సిహెచ్. నాగరాజు, రాజీవ్, వీరయ్య, ముత్యాలమ్మ, రమ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగు లాభదాయకం

మునగాల, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయాధికారి బి. అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆకుపాముల రైతు వేదికలో నిర్వహించిన క్లస్టర్ స్థాయి రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఆయిల్‌ఫామ్ సాగుకు అయ్యే ఖర్చు వివరాలు, ప్రభుత్వ రాయితీలను వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం ఇతరులకు 90 శాత ం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని, ఎకరానికి పంట దిగుబడి 10–14 టన్నుల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాలు దిగుబడి ఉండదని ఇందుకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరాకు అంతర పంటల సాగుకు గాను 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు చెల్లిస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణాధి కారులు, వ్యవసాయాధి కారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎఈవో ముస్తఫా, పత ంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్,



ఫీల్డ్ అసిస్టెంట్ అమర్‌నాథ్, సింగిల్‌విండో చైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి, గడ్డం చంద్రారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రైతులు వెంకటనారాయణ, సైదులు, గన్నా సత్యనారాయణ, బొమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక దురాచారాలను రూపుమాపాలి

నడిగూడెం, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన నడవడిక ఉండాలని, సోదరబావంతో మెలగాలని, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో మంగళవారం జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఆర్థిక అసమానతలు లేనప్పుడే నిజమైన ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. కులమతాలకతీతంగా సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర రావు, ఎస్ఐ ఏడుకొ ండలు, సర్పంచ్ యాతాకుల వీరస్వామి, ఎంపీవో లింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, కార్యదర్శి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామాపురంలో లఘుచిత్రం చిత్రీకరణ

మునగాల, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామ ం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 260 జాబ్‌కార్డు లకు గాను 116 మందికి వంద రోజుల పనులు కల్పించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలిచినట్లు జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య తెలిపారు. జాతీయ ఉత్తమ పంచాయితీ అవార్డుల కోసం మంగళవారం గ్రామంలో లఘుచిత్రం చిత్రీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాన్ని రాష్ట్రంలోనే తృతీయ స్థానంలో నిలిపినందుకు గాను గ్రామ సర్పంచ్ దేవరకొండ రమేష్, పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పీవో శ్రీరాములు, సాంబిరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, డిఆర్‌డిఎ అధికారి లక్ష్మీనారాయణలు గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

మునగాల, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన పుల్లూరి రామారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రామారావు కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. అంతే కాకుండా ఆ కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు పడిశాల రఘు ద్వారా అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం రామారావు విబికెగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పడిశాల రఘు, ఐకెపి వివోఎల జిల్లా అధ్యక్షులు కస్నం శారద, జిల్లా కార్యదర్శి పండగ శైలజ, మండల అధ్యక్షురాలు ఉమారాణి, వెంకన్న, షాబీర, సామ్రాజ్యం, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పట్టణంలోని గ్లోబల్ హైస్కూల్‌లో మంగళవారం సివి రామన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్యాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్టు, ఆయన సాధించిన బహుమతులు, కీర్తి ప్రతిష్ఠలను గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల ప్రయోగాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి గుర్వయ్య, ఉపాధ్యాయులు శ్యామల, కళ్యాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పొట్టా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఆవిష్కరించే శాస్త్ర సాంకేతిక ప్రయోగాలే దేశ భవిష్యత్ నిర్మాణానికి పునాదులుగా మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లపై ఆధారపడిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




పట్టణంలో మంగళవారం నవోదయ టైలర్స్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాలు, అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్‌లు మాట్లాడుతూ 1936లో ఎలియాస్ హువే కుట్టుమిషన్‌ను కనిపెట్టారని నాటి నుండి నేటి వరకు దేశంలో అనేక మంది టైలరింగ్ కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు. కార్పోరేట్ వ్యవస్థ రెడీమేడ్ దుకాణాలు వచ్చాక కుట్టుమిషన్ల గిరాకీ చాలా తగ్గిందని, కుట్టుమిషన్లు కుట్టే వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీలు లేవని, వారికి కంటి చూపు తగ్గి వెన్నుముక సమస్యలు వస్తున్నాయని వీరిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చాంద్‌పాషా, అల్లాభక్షు, ఎస్‌కె జానిమియా, పాషా, జానీ, నాగవారి, హరీష్, ఖాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇసున స్తంభంతో ప్రజలు భయాందోళన

వలిగొండ, ప్రభాతవార్త :

వలిగొండ పట్టణ ప్రధాన కూడలి రాజీవ్‌గాంధీ చౌరస్తాలో గత 30,40 సంవత్సరాల నుండి ఇనుప స్తంభం ఏర్పాటు చేసి ఉన్నది. ఇన్ని సంవత్సరాలు గడిచిన, ప్రభుత్వాలు మారినా కానీ విద్యుత్ స్తంభాన్ని మార్చిన నాథుడే లేడు. నిత్యం 24 గంటలు ప్రజలు గుంపులు, గుంపులుగా సంచరించే ఈ ప్రదేశంలో ఒకే స్తంభానికి కనీసం 30 కనెక్షన్ల వరకు ఉన్నాయి. వర్షం వచ్చిన, కనీసం మంచు కురిసిన స్తంభాన్ని తాకితే ఎర్త్ వచ్చి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు వెంటనే స్పందించి ఇనుప స్తంభాను తొలగించి భారీ సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.



# దళితులను నిలువునా మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### -బీజేపీ రాష్ట్ర నాయకులు హరిశంకర్ గౌడ్

గుండాల ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ దళితులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిలువునా మోసం చేస్తుంది బిజెపి రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప అధ్యక్షతన జరిగి ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని, మాట్లాడుతూ.. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని మోసం చేసారని, మరో మారు అదే సామాజిక వర్గాన్ని మోసం చేయడానికి దళిత ఢఘ పథకాన్ని తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. దళితుల పటలన బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం అమలు చేసి తమ నిజాయితీని నిరూపించు




కోవాలని ఆయన సవాల్ చేశారు. అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు నవాబుపేట రిజర్వాయ కాలువలను తక్షణమే పూర్తి చేసి భూములు కోల్పోయే రైతులకు తక్షణమే పరిహారం చెల్లించి ఆదుకోవాలిన డిమాండ్ చేశారు. అధ్వానంగా మారిన రోడ్లకు తక్షణమే నిధులు కేటాయించాలని, ఆటోమేటిక్ స్టార్టలను తొలగింపు ఆలోచన తక్షణమే విరమించుకోవాలని, విద్యుత్ అప్రకటిత కోతలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలతో పెద్దపడిశాల సర్పంచ్ రావుల మల్లేషయాదవ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొటారి రుద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శ గంగాపురం రమేష్ గౌడ్, మండల కార్యదర్శి ఎర్రగొల్ల నర్సింహ్మా, ఆలేరు నియోజకవర్గ బిజెవైఎం కోకన్వీనర్ పింగళి విజయ్‌రెడ్డి, సీనియర నాయకులు పగడాల అంబాదాసు, మండల ఇజెవైఎం అధ్యక్షులు మచ్చ వివాకర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లెపాక పద్మ, నాయకులు పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగోసా బిజేపీ భరోసా కార్నర్ ముగింపు సమావేశం

వలిగొండ, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ప్రజాగోస బిజేపీ భరోసా కార్నర్ ముగింపు సమావేశం శక్తి కేంద్ర ఇంచార్జ్ మారోజు అనిల్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ .. భువనగిరి నియోజకవర్గంలో మొత్తం 77 శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరికి వివరించేందుకే ప్రజాగోస బిజేపీ భరోసా యాత్ర ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు.పల్లెలు అభివృద్ధి చెందేందుకు పథకాల ద్వారా మండలానికి రూ.4కోట్లు విడుదల చేయించడం జరిగిందని అన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాలలో




3 కోట్ల ఇండ్లను మంజూరు చేసిన ఘనత ప్రధాని మోడికే దక్కుతుందని అన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో లేని దుర్గక్ పాలన కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఎద్దేవా చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని డీజిల్, గ్యాస్, పెట్రోల్ ధర కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అధికంగానే ఉందని, ప్రభుత్వ పన్నుల రూపంలో పేద ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మందు షాపుల వ్యాపారం రూ.40వేల కోట్ల ఆదాయాన్ని కూడగట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి మందు వ్యాపారం ప్రారంభించాలని సూచించారని అన్నారు. రాష్ట్రంలో 8 నెలల తరువాత రాబోయే మోదీ బిజేపీ ప్రభుత్వమని ప్రజల్లో భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పీ.వీ. శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, నాగెల్లి సుధాకర్, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, రెగూరి అమరేందర్, రాచకొండ క్రిష్ణయాదవ్, పాశం భాస్కర్, నర్ల నర్సింహరావు, చందా మహేందర్‌గుప్త, చిక్క కృష్ణ, సీ.ఎన్.రెడ్డి, మైనిళ్ళ మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్, ఎల్లంకి మురళి, బుంగమట్ల మహేష్, మాటూరి శ్రీశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు వెగ్గళం శివరాజ్‌కుమార్, మౌనిక, బొడ్ల వెంకటరమణ జ్ఞాపకార్థం వారి సతీమణి మాధవి, ఇటికెల మల్లిఖార్జున్ చారి, విజయ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, వీరేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సాధాసీదాగా కౌన్సిల్ సాధారణ సమావేశం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి మేఘారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్‌లు కోతుల బెడద, కుక్కల బెడదను నివారించాల్సిందిగా, అదేవిధంగా రోడ్డు డివైడర్ నిర్మాణం చేసిన తదుపరి రోడ్డుపై మట్టిన అలాగే ఉంచడం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఇట్టి మట్టిని తొలగించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధి ప్రారంభంలో వెల్కం బోర్డులు ఏర్పాటు చేయాలని, డివైడర్‌లో అడ్వైస్‌మెంట్ బోర్డులు ఏర్పాటుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్‌లు, వనం స్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్, చక్రవర్తి, కూరెళ్ల కుమారస్వామి, కో.ఆప్షన్ సభ్యులు గనగాని నరసింహ, ఎం.డీ నభి పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, బిజెపి రాష్ట్ర నాయకుడు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని బాబుల్ నాయక తండా, మోతీరాంతండ, పల్లేపహాడ్, సంగ్యతండ, చిన్న లక్ష్మాపూర్, రాంపూర్, కొండాపూర్, దయ్యంబండ గ్రామాలలో కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ.. రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళాలని అన్నారు. అవినీతిలో కరుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, జిల్లా అధికారి ప్రతినిధి, దొంకన్ రాజు గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జీ నరేందర్ నాయక్, శత్రునాయక్, సర్పంచ్ రమేష్ నాయక్, జక్కుల



వెంకటేష్‌యాదవ్, గోనె కృష్ణ, పెండెం నర్సింహులు, బోర్ల రామచంద్రం, బూతు అధ్యక్షులు రాజేష్ నాయక్, దాసరి సురేష్, రాజేష్ నాయక్, గౌరీనాథ్, చిన్న గురవయ్యా, అడివయ్య, బోల్లు నరసింహులు, పులి బాలేష్, వీరు నాయక్; సర్పంచ్ లిలితా దేవేందర్, సర్పంచ్ లలితా శ్రీనివాస్ నాయక్, సాయి, బర్ల లచ్చయ, కొన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగియనున్న సీపీయం పాదయాత్ర

మోత్కూరు, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న పాలకుర్తి నియోజకవర్గ ఒనుండి చేపట్టిన పాదయాత్ర బుధవారం హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ముగియనున్నది. ఈ పాదయాత్రకు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు, అడ్డగూడూరు మండలాల గ్రామపంచాయతీ సిబ్బంది ముగింపు సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కార్మికులు పోరాడి సాధించుకున్న 20 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చిందని, ఈ నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల గ్రామపంచాయతీకి సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపకుండా కుట్ర జరుగుతుందని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్రమోదీ ప్రభుత్వం



రోజుకు రూ.178, రూ.4,620లకు కనీస వేతనం పెంచిందని, లేబర్ కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక చట్టాల సంక్షేమానికి నోచుకోని దుస్థితికి కార్మికులు దూరం అవుతున్నారని అన్నారు. పాలకులు మారినా కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని, 76 సంవత్సరాల స్వాతంత్ర్యంలో నిర్లక్ష్యం, నిరాధరణకు గురైన వారు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులే గ్రామ పంచాయతీ ఉద్యోగులు అని అన్నారు. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సభకు బయలుదేరారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది ముగింపు పాదయాత్ర సందర్భంగా మండల గ్రామపంచాయితీ సిబ్బంది సిఐటియు ఆధ్వర్యంలో హైద్రాబాద్‌కు వాహనాల ద్వారా బయలుదేరారు. వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల కోసం ఈ నెల 12న పాలకుర్తి నుండి ప్రారంభమైన పాదయాత్ర ముగింపు సందర్భంగా వెళ్తున్నామన్నారు. పంచాయితీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముత్తయ్య, కరీం, లింగయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, స్వాతి, లలిత, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో ఆర్టీఓ అధికారులు తనిఖీలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కేంద్రంలో ఆర్టీఓ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలలో వాహన తనిఖీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది వాహనాలను పలు కారణాలతో సీజ్ చేసినట్లు తెలిపారు. యదాద్రి జిల్లాలో 6వేలకు పైగా వాహనాలు టాక్స్ చెల్లించకుండ తిరుగుతున్నాయని అన్నారు. పెండింగ్ టాక్స్, ఫిట్నెస్ లేకపోవడం, ఇన్సూరెన్స్ అన్ని సరిగ్గా ఉండాలని, ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపురం, సింగారం గ్రామాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అభివృద్ధి పరిచిన పనులను ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం నిధులను కేటాయిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని ఆమె అన్నారు. రాష్ట్రంలో కేజీ టూ పీజీ ఎన్నో గురుకుల పాఠశాలను ప్రారంభించి నిరుపేద విద్యార్థులకు విద్య సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం విద్యా వకాశాలను కల్పిస్తూ వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, తహసీల్దార్ ఎం.జయమ్మ, సర్పంచ్‌లు దొండ కమలమ్మ, జామ యాదయ్య, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఉపాధ్యాయులు టి.గోపాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

మోత్కూరు, ప్రభాతవార్త :

మార్చి 6 నుండి 14 వరకు జరగనున్న మోత్కూరు శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగొని రామచంద్రుగౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. 6న తెల్లవారు జామున స్వామి వారి కళ్యాణం, 7న హోళీ, 8న గరుడ సేవా, 9న హరికథ, 10న రథోత్సవం, 11న సాంస్కృతిక కార్యక్రమాలు, 12న తెల్లవారు జామున అగ్నిగుండాలు, 13న భజనలు, 14న ధోపోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షులు రామచంద్రుగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కారుపోతుల వెంకన్న, సూదగాని క్రిష్ణయ్య, బూర యాదయ్య, బుర్ర నర్సయ్య, తోట యాదగిరి, మొరిగాల రాజయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బందెల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే పిల్లలందరూ శాస్త్రవేత్తలే

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ శాస్త్రీయ దినోత్సవ వేడుకలు కోమరబండ తేజ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కోదాడకు చెందిన శాస్త్రవేత్త చెన్ను సుధాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గత 15 రోజుల నుండి విద్యార్థులు పాఠశాలలో ప్రయోగాలు చేశారు. మన చుట్టూ ఉన్న అన్ని సమస్యలను సైన్స్ పరిష్కరిస్తుంది అనే అంశం ఆధా రంగా విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు చేయడం జరిగింది. వీరిలో అత్యుత్తమ ప్రయోగాలు చేసిన విద్యార్థులకు శాస్త్రవేత్త సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి ప్రశ్నించే పిల్లలందరూ శాస్త్రవేత్తలేనని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అకాడమిక్ ఇంచార్జి ప్రసన్నకుమార్, వైస్ ప్రిన్సిపాల్ మంత్రి ప్రగద వేణుగోపాలరావు, సైన్స్ టీచర్లు సరళ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఓరుగంటి ప్రభాకర్

కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఓరుగంటి ప్రభాకర్‌ను నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆయన నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు హర్షం ప్రకటించి అభినందనలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైలర్లకు సన్మానం

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



టైలర్స్‌డే సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శాలిగౌరారంలోని టైలర్స్‌కు ఘనంగా సన్మానించారు. టైలర్లు ధీకొండ నరేందర్, అన్నెబోయిన సోమయ్య, లింగయ్య, కర్నాటి సుజాత, మిర్యాల సుజాతలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయులు, చామల మహేందర్‌రెడ్డి, ఆకవరం అశోకాచారి, గుండ్ల రామ్మూర్తి, చిర్రబోయిన శ్రీనివాసులు, మురారిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

కుల వివక్షత లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీలో సివిల్ రైట్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. గ్రామంలో కుల వివక్షత లేకుండా ప్రజలు కలిసి మెలిసి స్నేహ పూర్వకంగా ఉంటునారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జంగిర్, పంచాయతీ కార్యదర్శి లాలయ్య, వార్డు సభ్యులు నల్ల శ్రీకాంత్, ఏఈఓ తిర్మాల్‌రావ, గ్రామప్రజలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో యాత్ర

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**



<u>కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>

పీసీసీ అధ్యక్షుడు రేవంతన్నకు తోడుగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వార్డుల్లో ప్రజల కష్టాలు వింటూ వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కడిగేశ్వారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని, కాంగ్రెస్ హయాంలోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు బీఆర్ఎస్‌కు చెరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్, లావుడ్యా నరేష్, ఫక్రుద్దీన్, ఫైజుదీనదన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

<u>చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



ఎప్పటినుంచో ధరణిలో ఉన్న సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని ధరణిలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని వాగ్దానమే తప్ప రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా కావడం లేదని అన్నారు. ఎండలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రుణమాఫీ ఏకకాలంలోనే ఇవ్వాలని కోరారు. పోడు సాగుచేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. కార్లపాటి రామనాథం, శ్రీను, బొర్రా కేశవులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన ఎంపికలు

<u>పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



ఐటీడీఏ పీవో ఆదేశానుసారం గత మూడు రోజులుగా నిర్వహిసునతన్న బ్యాటరీ టెస్ట్‌లో గిరిజన బాల, బాలికలకు 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించారు. గత మూడు రోజులకు కలిపి బాలురు 280, బాలికలు 181 మంది ఈ టెస్టులో ప్రారంభించారు. బ్యాటరీ టెస్ట్‌లో మెరిట్ ప్రాతిపతికన ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపిక చేయబడ్డ బాల,బాలికలకు మార్చి 18న జరిగే ఫైనల్ సెలక్షన్‌లో పాల్గొనాల్సి న ఉంటుందని, ఈ బ్యాటరీ టెస్ట్ మెరిట్ ప్రాతిపదికన లీస్ట్ తయారు చేసి ఐటీడీఏ పీవో అధికారి అనుమతితో వీరికి తదుపరి ఎంపికలకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. హెచ్ఎం చందు, పీడీలు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, నగేష్, మోతిలాల్, హరికృష్ణ, కృష్ణవేణి, రాంబాబు, నాగరాజు, వీరన్న, ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.

## బూరం నాగ మరణం బాధాకరమం

<u>జూలూరుపాడు, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



బూరం నాగ మరణం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. జూలూరు పాడు మండలంలోని కొత్తూరు పంచాయతీకి చెందిన బూరం నాగ మరణం బాధాకరమని, వారి కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని అన్నారు. ఆయన వెంట చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, యాసా రోశయ్య, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, ఎస్కే పూల్ సాహెబ్, శివకృష్ణలు పాల్గొన్నారు.

## సీనియర్ పీవో బేతిరాజుకు పదవీ విరమణ సన్మానం

<u>కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



సింగరేణి సంస్థ పర్సనల్ విభాగంలో సుమారు 35 సంవత్సరాల పాటు పనిచేసి ప్రస్తుతం పర్సనల్ విభాగంలో సీనియర్ పీవోగా ఉన్న బేతిరాజు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ వెల్ఫేర్ బసవయ్య ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఏఈపీఏటీబీ, కమ్యూనికేషన్ స్పోర్ట్స్, సీపీఆర్ఎంఎస్ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన సేవలను కొనియాడారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డీజీఎం ప్సనల్‌లు శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, జీవీ కిరణ్‌కుమార్, వేణుగోపాల్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు గట్టు స్వామి, సుశీల్ కుమార్, శివకుమార్, సంతోష్‌కుమార్, రామారావు, పీఏ వరప్రసాద్, సుందర్‌రాజు, ఎంసీ పాస్‌నెట్ పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

<u>కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. 08744-243666 నంబర్ ద్వారా జిల్లా ప్రజలు ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలు పైన తెలిపిన నంబర్‌కు ఫోన్ చేసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**- మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**

<u>కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ పాల్గొని ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారికి విజేత, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి తదితరులు పాల్గొన్నారు. మొత్తం 26కంపెనీలు పాల్గొనగా 2037 మంది ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

<u>చుంచుపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>

మండలంలోని విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పరీక్షా కేంద్రాన్ని సర్పంచ్ బానోత్ గోవిందు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచిత మందులతో పాటు ఉచితంగా కంటి అద్దాలను సైతం అందజేయడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈవో బాబురావు, జూనియర్ అసిస్టెర్ రవి, వార్డు సభ్యులు కాళిదాసు, పూర్ణ, డాక్టర్ సువర్ణ, ఏఎన్ఎం , నర్సులు, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక శ్రద్ధ

**- సకల సౌకర్యాలతో దవాఖానాలు**

<u>చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఆస్పత్రులను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యంగా గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా అన్ని సౌకర్యాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించడం జరిగింది. గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకోవడానికి ముందుకు రావడం జరుగుతుంది. చంద్రుగొండ పీహెచ్‌సీలో ఆస్పత్రి సిబ్బంది కూడా అదే విధంగా పలు రాత్రి కూడా ఎంతో శ్రమతో కాన్పులు చేయించడం జరుగుతుంది. రాత్రి డ్యూటీ అయిన స్టాఫ్‌నర్సు అనిత తనవంతు కృషి బాధ్యతతో నార్మల్ డెలివరీలు చేయిస్తున్నారు. గానుగపాడు గ్రామానికి చెందిన యమున, బూరుగు శ్రావణీలకు స్టాఫ్‌నర్సు అనిత సుఖ ప్రసవాలు చేయించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ తెలిపారు. వారికి కేసీఆర్ కిట్లను అందించామన్నారు.

## ప్రెస్‌క్లబ్ పంచమ వార్షికోత్సవ నూతన డైరీ ఆవిష్కరణ

నాంపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రాష్ట్ర పౌర సంబంధాల సమాచార కార్యాలయంలో నల్లగొండ జిల్లా నాంపల్లి మండల ప్రెస్‌క్లబ్ పంచమ వార్షికోత్సవ నూతన డైరీని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మంగళవారం ఆవిష్కరించారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరెడ్డిలు మీడియా అకాడమీ చైర్మన్‌కు అల్లం నారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డిలకు పూలబొకేలు, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ మారుమూల మండలంలో జర్నలిస్టులు డైరీ ప్రచురించి తన చేతుల మీదుగా ఆవిష్కరింపజేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె హెచ్ 143 మండల శాఖ అధ్యక్షుడు తిరుమణి శేఖర్, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లుకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు కోరే మురళి, ప్రధాన కార్యదర్శి కోట అయోధ్య, గాలెంక వినోద్‌కుమార్, టియుడబ్ల్యుజె ఉపాధ్య క్షులు విజయ్‌కుమార్, కర్నాటి భక్తతుకారం, సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, జర్నలిస్టులు మంగి మహేష్, కాటిక సైదులు, సైదన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంతోనే బిఆర్ఎస్‌లో చేరికలు

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ కుల ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, చాడ హతీష్ రెడ్డి, సోమ రమేష్, దాసరి వెంకన్న, గిరిగాని శ్రావణ్, భాను, బింగి శ్రీను, మామిళ్ల సాయి, మారుపాక రామకృష్ణ, దుబ్బాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని 26వ వార్డులో యశోద హాస్పిటల్ సహకారంతో కౌన్సిలర్ ఆసిమా సుల్తానా బషీరుద్దీన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కౌన్సిలర్ ఆసిమా సుల్తానా బషీరుద్దీన్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు వైద్యపరమైన సేవలు అందించేందుకు యశోద ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సాజిద్ హుస్సేన్, డాక్టర్లు సోహెల్, హర్షద్, శివాని, అన్‌స్లిమ తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:





మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు, మాజీ ఎంపిటీసీ పుట్ట రేణుక భర్త పుట్ట శ్రీనివాస్, పోట్ల పహాడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ హిమాకర్‌రెడ్డి తండ్రి రాఘవరెడ్డి, ఎంపిటీసీ మేకపోతుల సైదమ్మ తల్లి ఇటీవల మరణించడంతో వారి స్వగృహాలకు వెళ్లి కుటుంబాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్ట శ్రీనివాస్ మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీ ఎల్లప్పుడు మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, సర్పంచ్లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామినేని పుష్పావతి కృష్ణయ్య, ఎంపిటీసీ మామిడి రేవతి వరదాములు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్జీ కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:




సమాజంలో దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు ఎనగందుల గిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ దర్జీల దినోత్సవం సందర్భంగా మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పద్మశాలి బవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు దర్జీలు ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారని అన్నారు. మనిషికి కావలసింది కూడు గుడ్డ గూడు అందులో రెండవ దాన్ని అందంగా మలిచేశాడే దర్జీ అలాంటి దర్జీకి నేడు సమాజంలో ఆదరణ లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. టైలరింగ్ షాపులకుక విద్యుత్ చార్జీలలో రాయితీలు కల్పించాలని, సబ్సిడీ ద్వారా బ్యాంకు రుణాలకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లాలని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములు, టైలర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి కస్తూరి గోపి, కోశాధికారి సోమ వెంకన్న, ఉపాధ్యక్షులు సురేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ మీనారెడ్డి మృతి

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ మీనారెడ్డి 70 అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. 5 దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు చెప ట్టారు. మీనారెడ్డి అంత్యక్రియల్లో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. మీనారెడ్డి అంత్యక్రియలకు దామోదర్‌రెడ్డి పాడె మోశారు. మండల పార్టీ అధ్యక్షులు కందాల వెంకట్‌రెడ్డి సామ మల్లారెడ్డి, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, సర్పంచ్ పన్నాల అలివేలు సంజీవరెడ్డి, ముస్కు రామచంద్రారెడ్డి, జమాండ్ల సత్య నారాయణ రెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న, పాండు నాయక్, సిగ శ్రీనివాస్, అరేంపుల రాజు లు పాల్గొన్నారు. మీనారెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. మృతుడు మీనారెడ్డికి భార్య ఒక కూతురు ఉన్నారు.

## చెరువు నీరు వృధా...

నూతనకల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



చెరువు తూములను ఎటువంటి అనుమతులు లేకుండా తీసి నీటిని వృదా చేస్తున్న సంఘటన మండల పరిధిలోని తాళ్లసింగారంలోకి రామ సముద్రం చెరువులో చోటుచేసుకుంది. గత వారం రోజులుగా తూములను పూర్తిగా తీయడంతో చెరువు నీళ్ల బయటికి వెళ్లి చెరువు ఖాళీ అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది వ్యక్తులు చేపలు పట్టడం కోసమే తూములు తీసి ఉండవచ్చని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని నీళ్ల పూర్తిగా వెళ్లిపోతే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూమును వెంటనే మూసివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో జమీరుద్దీన్ ఎంపిడీఓ ఇందిరాలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బక్కహేమ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాటా ్డారు. ప్రతి ఒక్కరు కళ్ల పరీక్షలు చేయించుకొని కావలసిన మందులను అవసరమైన అద్దాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, మండల వైద్యాధికారి ఆశ్రీత, బిందు పంచాయితీ కార్యదర్శి శ్రీనాద్ నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తండాలో స్వపరిపాలన

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొత్త తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధికారులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు వేశాదారణలతో విధులు నిర్వహించారు. విద్యార్థులు గోపి, మనోజ్, దుర్గాప్రసాద్, ఘన, నవ్యశ్రీ, అనిత, వర్షిత అధికారులు ప్రజా ప్రతినిధులుగా పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు గోపగాని సుధాకర్, నాగమణి పాల్గొన్నారు.

# మరిచిపోలేని మధుర జ్ఞాపకాలు

**యాభై మూడేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు**

**పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్న పూర్వ విద్యార్థులు**

**హోదాలను మరిచి విద్యార్థులుగా మారిన వేళ**

**విద్య నేర్పిన గురువులకు సన్మానం**

**సహచర మిత్రులకు కానుకగా దుస్తులు**

**మృతుల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం**






చిట్యాలరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: చదువులమ్మ ఒడిలో సేదదీరి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి యాభై మూడేళ్ల క్రితం విడిపోయిన విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకుని ఉప్పొంగిపోయారు. స్నేహితులతో ఊసులాడారు. విద్యాభ్యాసం రోజులను చర్చించుకున్నారు. ఈ అపూర్వ ఘట్టానికి చిట్యాల మండలం ఉరుగడ్డ గ్రామంలోని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వగృహం మంగళవారం వేదికయ్యింది. ఇదంతా చిట్యాల పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సందడితో వేదిక కళకళలాడింది.

**ఎక్కడోపుట్టి ఎక్కడోపెరిగి ఇక్కడే కలిశాం:**

ఎక్కడోపుట్టి ఎక్కడోపెరిగి ఇక్కడే కలిశామన్న ఓ సినిమా కవి మాటలను చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి 1969/70 బ్యాచ్ చదివిన 53 మంది విద్యార్థులకు 11 మంది మృతి చెందగా 36 మంది పూర్వ విద్యార్థులు హాజరై నాటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. సుమారు 53 ఏళ్ల తర్వాత కలుసుకొని కుశల సమాచారం అడిగి తెలుసుకున్నారు. గతంలో చదివిన తరగతి గదుల్లో చిన్నపిల్లల్లా కూర్చున్న నాటి మధుర జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. వారు చెప్పిన మాటలను నెమరవేసుకుంటూ సందడి చేశారు. విద్యాబుద్దులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన నాటి ప్రధానోపాధ్యాయులు ఎ. అంజిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు జయారావు కృష్ణయ్య, హిందీ ఉపాధ్యాయులు బైరు అంజయ్యలకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వస్త్రాలను బహుకరించారు. పాఠశాలకు పునర్వైభవం తేవడంతోపాటు సేవాకార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నారు. సామూహిక భోజనాల అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తోటి సహచర మిత్రుల కోసం తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన దుస్తులను కానుకగా అందజేశారు. అలాగే మృతి చెందిన ముగ్గురు స్నేహితుల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు దుస్తులను అందజేశారు.

**బాల్య స్నేహితుల కలయికతో ఆనందంగా ఉంది: గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్**




చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది రాజకీయాల్లో బిజీగా ఉండటం వలన ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. నాటి జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆనాడు గురువులు చెప్పిన పాఠాలవల్లే మేము ఈ స్థాయిలో ఉన్నాం. ఇక్కడే పదో తరగతి పూర్తి చేసిన నేను రాజకీయాల్లో ఎన్నో రాజ్యాంగ పదవులను పొందాను, ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ పదవిలో కొనసాగుతున్నాను. రాష్ట్రానికి సేవలు అందించడానా అదృష్టంగా బావిస్తున్నాను.రోజు ఎంతో మంది కలుస్తారు కానీ నా బాల్య స్నేహితులను కలువలేకపోయాను అని అనుకునే వాడిని, నేడు ఆకోరిక తీరడంతో చాలా ఆనందంగా ఉంది. త్వరలో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాను.

**స్నేహితులను ఏకం చేసే ప్రయత్నం: శీల రాజయ్య, పూర్వ విద్యార్థి, చిట్యాల**

యాభై మూడేళ్ల క్రితం పదో తరగతి చదివి విడిపోయిన విద్యార్థులం కలుసుకోవాలని వచ్చిన ఆలోచనతో నా స్నేహితుల సహాయంతో అందరి ఫోన్ నెంబర్లు, చిరునామాలను సేకరించారు. ఈ కలయికకు నెల రోజులు శ్రమించాం. అప్పుడు గురువులు ప్రోత్సాహంతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నాం. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం మరిచిపోలేను. ఎన్ని పనులు ఉన్నా కూడా స్నేహం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చారు. అదే స్నేహం విలువ.

**ఆపదలో స్నేహితులకు అండంగా ఉండాలి: ఏ. అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు**

నాడు విద్యాబుద్దులు నేర్పిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉడడం గర్వంగా ఉంది. తోటి విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన అందరూ అండగా ఉండాలి. 53 ఏళ్ల తర్వాత ఇలా మీ అందరినీ కలుస్తానని ఊహించలేదు. ఇన్నేళ్లకు కలుసుకోవాలని ఆలోచన వచ్చి ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ వయసులో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడమే ప్రధానం.

## మిర్యాలగూడలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు

**-నేడు మహా ప్రదర్శన, బహిరంగ సభ**


**-హాజరుకానున్న బృందాకరత్..**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**



మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పట్టణంలో బుధవారం ప్రారంభం కానున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాసభ ప్రాంగణాన్ని మంగళవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, మహాసభ అహ్వాన సంఘం చైర్మన్ జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా గిరిజన జనాభా కలిగి మిర్యాలగూడ కేంద్రంగా జరుగుతున్న మహాసభలు ప్రాధాన్యత సంతరించుకున్నాయన్నారు. మహాసభల మొదటి రోజు మార్చి 1న గిరిజన సంస్కృతి సాంప్రదాయ దుస్తులతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో బహిరంగ సభ జరగనుందన్నారు. ఈ సభకు మాజీ ఎంపి, అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్, మాజీ ఎంపి అదివాసి అధికార రాష్ట్రీయ మంచ్‌చైర్మన్ మీడియం బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు హాజరుకానున్నట్లు తెలిపారు. మార్చి 2, 3 తేదీల్లో సుమారు 1000 మంది ప్రతినిధులు గిరిజన సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. మహాసభల ప్రాధాన్యత చాటుతూ పట్టణ ప్రధాన వీధులు పచ్చని తోరణాలు ఫ్లెక్సీలు బ్యానర్లతో నిండిపోయాయి.

## కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి



మోతె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. దాసరి గురు లింగం చేను వద్ద మోటర్ పెట్టేందుకు వెళ్లి వచ్చేసరికి గొర్రెలపై కుక్కలు దాడి చేసి విచక్షణారహితంగా కరవడంతో ఆరు గొర్రెలు మృతి చెందగా, రెండింటికి గాయాలయ్యాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వీటి విలువ సుమారు 50000 ఉంటుందన్నారు. గ్రామంలో కుక్కలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## మోత్కూర్ మున్సిపాలిటీలో ముసలం..??



మోత్కూర్ ప్రభాతవార్త: మోత్కూర్ మున్సిపాలిటీ జనరల్ బాడీ మీటింగ్‌ను బహిష్కరించిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 5 కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన 3 కౌన్సిలర్లు, మున్సిపాల్ కమిషనరకు అల్టిమేట్ జారీ చేస్తూ స్వచ్ఛందంగా మీటింగ్‌ను బహిష్కరించిన కాంగ్రెస్. ఇటీవల మోత్కూర్ మున్సిపాలిటీలో చైర్మన్ వర్సెస్ కౌన్సిలర్లు అన్న శీర్షికతో వచ్చిన వార్తనే ఇందుకు నిదర్శనమని తెలుస్తుంది. మంగళవారం బిఆర్ఎస్‌కు సంబంధించిన ఐదుగురు కౌన్సిలర్లు క్యాంపులో ఉన్నట్లుగా సమాచారం. బడ్జెట్‌లో ప్రతిపాదించిన పనులు చేయకపోగా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని మోత్కూర్ మున్సిపాల్ కౌన్సిలర్లు గుర్రం కవిత, రెండవ వార్డ్ కౌన్సిలర్ కారు పోతుల శిరిష, వై.ఎల్లమ్మ, మున్సిపాల్ కమీషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేసి, మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించారు. మోత్కూర్ మున్సిపల్ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ బొల్లెపెల్లి వెంకటయ్య, పురుగుల వెంకన్న, మలిపెద్ది రజిత, దబ్బేటి విజయ, లంకల సుజాత, వీరు మున్సిపాల్ సమావేశానికి హాజరు కాకుండా టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకుని అండదండలతో మున్సిపాల్ సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డిని వ్యతిరేకిస్తూ సమావేశానికి హాజరు కాలేదని సమాచారం. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని పలువురు అనుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ వద్ద ఎన్నికలలో అభ్యర్థికి రూ.6లక్షలు తీసుకుని గెలిచిన తర్వాత చైర్మన్‌కు మద్దతుగా రూ.6లక్షలు తీసుకుని సమయం వచ్చినప్పుడు చైర్మన్‌కి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తన ఆధిపత్యాన్ని మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిరూపించడం కోసం తన అనుచరులతో మున్సిపాల్ చైర్మన్‌కు వ్యతిరేకంగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు పలువురు గుసగుసలాడుతున్నారు. మున్సిపల్ చైర్మన్ ఒంటెద్దు పోకడలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు స్వపక్షంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించినటులన తెలుస్తుంది.

## జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి నిరంతరం కృషి

పాలకవీడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జాన్‌పహాడ్ దర్గా గ్రామపంచాయితీ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తానని జడ్పీటీసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం గ్రామపంచాయితీ పరిధిలో రూ. 13 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎంపిపి భూక్యా గోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి సహకరించాలని కోరిన వెంటనే నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్ఆర్‌ఈజీఎస్ నుండి రూ. 8 లక్షలు మంజూరు చేయించగా జిల్లా పరిషత్ చైర్మన్ దీపికా యుగంధర్ సహకారంతో మరో రూ. 5 లక్షల ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపి ఉత్తమ్ సహకారంతో మండలంలో మౌళిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దీపికా యుగంధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావత్ గౌరి రాజు, ఎంపిటీసిలు బానోతు విజయ వెంకటి, కవిత నీమా నాయక్, బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్, దర్గా పూజారి జానీబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు లింగయ్య మృతి ప్రజలకు తీరని లోటు

### ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సిపిఐ సీనియర్ నాయకులు, గుడిమల్కాపుర ం మాజీ ఎంపిటిసి కురుమిద్దె లింగయ్య 65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం లింగయ్య నిరంతరం పోరాటం చేశారన్నారు. లింగయ్య



1975లో నారాయణపురం మండల విద్యార్థి సమాఖ్య యూనియన్ నాయకునిగా, యువజన సమాఖ్య నాయకుడిగా పనిచేస్తూ సిపిఐ మండల కార్యవర్గంలో పనిచేసి 1990లో సిపిఐ మండల కార్యదర్శిగా, 2014 వరకు కొనసాగారు. జిల్లా కమిటీ నాయకులుగా, అమరజీవి రులాం రసూల్ నాయకత్వంలో పనిచేశారు. భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యునిగా, వ్యవసాక కార్మిక సంఘం నాయకుడిగా, పనిచేశారు. 2001లో గుడిమల్కాపురం ఎంపిటిసిగా, ఉప సర్పంచుగా పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు నిరంతరం సేవలు అందిచారు. రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వచ్చిన సమయంలో ఈ ప్రాంత ప్రజలను సంఘటితం చేసి ఉద్యమాలను నిర్వహించి నాటి ఎంపీ సూరవరం సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి ల ద్వారా నాటి సిఎం వైఎస్ఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. లింగయ్య మృతి పట్ల సిపిఐ నల్లగొండ, యాదాద్రి జిల్లల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోద శ్రీరాములులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సిపిఐ, సిపిఐ ప్రజా సంఘాలకు తీరనిలోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఏశాలత అశోక్, కొల్లూరి రాజయ్య, బోలుగురి నర్సింహా, వెంకటేశ్వర్లు, దుబ్బాక భాస్కర్, దేశిడి నరేందర్‌రెడ్డి, చాపల శ్రీను, కత్తుల లింగయ్య, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కందుల లింగమ్మ, సర్పంచు కురుమిద్దె కళమ్మ, పొట్ట సత్యం, ముత్యల అంజయ్య, సుర్వి యాదయ్య, కొండూరు వెంకటేశం, మహేష్‌లతో పాటు టిడిపి నియోజవర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ తదితరులున్నారు.

# వరి పంటలను పరిశీలించిన వ్యవవసాయాధికారి



వేములపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం గండ్రవానిగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంటపొలాలను మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి ధీరావత్ సైదానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయశాఖ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ దిగుబడి సాధించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో అగ్గితెగులు, కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు ట్రైసైజోల్ ఎకరాకు 120గ్రాములు, 2కేసుగా మైసిన్ ఎకరాకు 500మిల్లీమీటర్లు, 3 ఐసోప్రోతయోలిన్ ఎకరాకు 250 మిల్లీమీటర్లు పిచికారీ చేయాలన్నారు. అగ్గితెగులు నివారణకు గాను 1కాపర్‌క్లోరైడ్ ఎకరాకు 50ఎస్పీ 300గ్రాములు, 2క్లోరాంత్రినిపోలే ఎకరాకు 60మిల్లీమీటర్లు, కాండం తొలుచుకు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం రాష్ట్ర తృతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### -సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి

వేములపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



మార్చి ఒకటి, రెండు, మూడు తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర తృతీయ మహాసభలలో గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన మిర్యాలగూడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు హనుమాన్‌పేట ఫైఓవర్ బ్రిడ్జి నుండి రవీంద్రభారతి వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు రవీంద్రభారతి మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో మాజీ ఎంపీ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మిర్యాలగూడ అమజీ ఎమ్మెల్యే సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపి ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ధర్మనాయక్, ఆర్ శ్రీరామ్‌నాయక్‌తో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మార్చి 2,3 తేదీలలో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, మహాసభలో రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మక్తాల లింగస్వామి, మల్లయ్య, పతాని శ్రీను, బొమ్మగాని ఎల్లయ్య, రాంబద్రు, పుట్ట సంపత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనచోదకులు నియమ నిబంధనలు పాటించాలి

### - డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రనాయక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ లారీలు, టిప్పర్లలాంటి వాహనాలు తమ పరిమితికంటే అధికంగా వేసుకొని వెళ్లడం వలన గాలికి డస్ట్, కంకర తదితరాలు రహదారులపై పడటంతో రోడ్డుమీద వెళ్లే వాహనచోదకులపై పడి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సామర్థ్యానికి మించి లోడ్‌లో వెళ్లే వాహనాలకు జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తదితరాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రనాయక్ మాట్లాడుతూ కమర్షియల్ వాహనాలు పన్ను చెల్లించకుండా రహదారులపై తిరుగుతున్నా నేరేడుచర్లకు చెందిన రెండు, గరిడేపల్లికి చెందిన రెండు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు తప్పనిసరిగా కమర్షియల్ వాహనాలు యాజమానులు రోడ్ టాక్స్ అయిపోగానే తప్పనిసరిగా రెన్యూవల్ చేయించుకోవాలన్నారు.

# పాత్రికేయుడిగా పారేపల్లి సేవలు అభినందనీయం


నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పాత్రికేయుడిగా, ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, వార్డ్ మెంబర్‌గా, సిపిఎం పార్టీ నాయకుడిగా మోహన్‌రావు చేసిన సేవలు అభినందనీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి స భ్యుడు కె.అనంతప్రకాశ్, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీనులు అన్నారు. మంగళవారం స్థానిక అరిబండిభవన్‌లో పారేపల్లి మోహన్‌రావు 3వ వర్ధంతి, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు రాచకొండ గోవిందమ్మ 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ ఎర్ర జెండా నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల కోసం పరితపించిన వ్యక్తి కామ్రేడ్ పారేపల్లి మోహన్‌రావు అని ఈ ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమ నిర్మాతగా, కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తల నిర్మాణకర్తగా ప్రజా ఉద్యమాలలో, విద్యార్థి యువజనసంఘ నాయకునిగా, మూడుసార్లు వార్డ్ సభ్యునిగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేశాడన్నారు. తెలంగాణ సాయధ పోరాటయోధురాలు రాచకొండ గోవిందమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళధనుంజయనాయుడు, మాజీ ఉపసర ్పంచ్ కుంకు తిరుపతయ్య, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతలూరి పెద సైదులు, సిఐటియు జిల్లా నాయకురాలు కొండపల్లి వరలక్ష్మి, ఐద్వా జిల్లా నాయకురాలు మొగిలిచర్ల రుద్రమ్మ, నాయకులు పాతూరి శ్రీనివాసరావు, ఎస్‌కె.హఫీజ్, ఎడ్ల సైదులు, కోటినాయక్, కృష్ణవేణి, చిత్తలూరి బాలసైదులు, షేక్ మదార్, చిలకరాజు వీరస్వామి, కొమ్మరాజు గణేష్, లక్ష్మి, చిలకరాజు శ్రీను, రావులసత్యం, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్‌డే

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



నేరేడుచర్లలో టైలర్స్‌డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.బషీర్, మండల అధ్యక్షుడు షేక్ చాంద్‌పాషా, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, ఎస్‌కె.లతీఫ్, ఆర్.కె.రాము, ఎస్‌కె.సైదులు, రాజేష్,ఆనంద్, రేక సత్యనారాయణ, లక్ష్మయ్య, కనకయ్య, బత్తిని శ్రీనివాస్, చిట్టిపోలు శ్రీనివాస్, గణేష్, బాలసైదా,గంజి వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, మైబెల్లి, ఎస్‌కె.రఫి, వై.సైదులు, కళావతి, జ్యోతి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పౌర హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వెంకటేశ్వర్లు నీలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డులో సివిల్ రైట్స్‌డే సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రతి పౌరుడు పౌరహక్కులతో పాటు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతినెల చివరిరోజున సివిల్ రైట్స్‌డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళిత వాడలలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ ఆర్.నాగయ్య, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రయోగాలకు సైన్స్ దోహదం: ఎంఈవో

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:

కొత్త టెక్నాలజీలని కనుగొనేందుకు గాను సైన్స్ ప్రయోగశాలగా దోహదపడుతుందని అనుముల మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో సైన్స్ డై సంబరాల్లో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సైన్స్ అనేది చదివేది కాదు చేసేదని, సైన్స్ మీద అసక్తి గల ఉపాధ్యాయులు, విద్యార్థులు మాత్రేమ ప్రయోగాలను చేయగలరన్నారు. అనంతరం ప్రకృతి



వైపరీత్యాలను కనిపెట్టే యంత్రాలను తయారు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ ప్రదర్శనలకు ప్రశాంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,



డైరెక్టర్లు నర్వనేని సతీస్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో: అనుముల మండలం చింతగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ పాషా నేతృత్వంలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు నూతన అవిష్కరణలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ర్యాగింగ్ నివారణకు చర్యలు చేపట్టాలి: టీఎస్‌యూటీఎఫ్

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:

ప్రతి కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు చర్యలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వడ్త్యా రాజు అన్నారు. మంగళవారం హాలియాలో టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల శాఖ అధ్వర్యంలో వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో సీనియర్ వేధింపులు తాళలేక అత్మహత్య చేసుకున్న వైద్య విద్యార్థిని ప్రీతి, బిటెక్ విద్యార్థిని రక్షిత అత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌తో పాటు సహాకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మన్నెం వెంకటేశ్వర్లు, మచ్చ సునీత, నలిగంటి ప్రతాప్, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, వీరాసింగ్, నూలకబత్తిన సురేష్, ఒరువాల సునిత,



నలిగంటి ప్రతాప్, సురేష్, సరిత, మన్నెం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:

టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, టైలర్ షాపులకు కరెంటు అమలు చేయాలని హాలియా టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అదిమూలం అంజనేయులు అన్నారు. మంగళవారం హాలియాలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుట్టుమీషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కుట్టు మీషన్ ట్రైనింగ్ సెంటర్‌లు నిర్వహించాలని, వయోవృద్దులకు పెన్షన్ అమలు చేయాలని, అరోగ్య భీమా కార్డులను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు హాలియా ప్రధాన వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొంగరి రవి, గడ్డం రమణయ్య, కార్యదర్శి చైతన్యనాయక్,



హరిబాబు, గడ్డం కృష్ణ, శంకర్, ముషిని యాదగిరి, వెంకటేశ్వర్లు, బీఎస్‌చారి, రమణ, స్రవంతి, జ్యోతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

చౌటుప్పల్‌మున్సిపాలిటీలో మంగళవారంజాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించేడం అత్యంత ఆవశ్యకమన్నారు. దేశంలో సైన్స్ టెక్నాలజీ రోజు రోజుకు మరింత అభివృద్ది చెందుతూ మానవ జాతి జీవన విధానాన్ని వేగంగా ముందుకు తీసుకెళుతందన్నారు. ఉపాధ్యాయులు అందించే విద్యా బోధనను క్రమశిక్షణతో పొంది ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. డ్రాయింగ్‌తో పాటు వివిధ అంశాలపై చక్కటి ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి సహకారంతో సమకూర్చిన మెమెంటోలను అందజేశారు.




రవికుమార్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ఎస్ఓ భవానీ, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగడ్, టిజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోగుల ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ట్రైం పాఠశాలలో సైన్స్ డే

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:



హాలియా మున్సిపాలిటీలోని ట్రైం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సీవీ రామన్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్‌కు సంబంధించి అనేక ప్రదర్శనలు ప్రదర్శించగా పలువురిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె.కోటిరెడ్డి, నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చిలుకూరు, ఫ్రిబ్రవరి 28 ప్రభాతవార్త ;



మండలంలోని స్థానిక మిట్స్ ఇంజనీరింగ్, పార్మసీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవవేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్స్ కళాశాల సేక్రటరీ, కరస్పాండెంట్ శ్రీమతి మధిర ప్రితిరెడ్డి, వైస్ చైర్మణ్ మధిర గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన్ శాస్ర ం యెక్క ప్రాముక్యతను గురించి ఉపయోగాలను ప్రజలకు తెలియజెయటమే జీతీయ సైన్స్ యొక్క ముఖ్య ఉదేశం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరావు, సివి రామన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నర్సి రెడ్డి, రామారావు వివిద విబాగాల అధిపపతులు, అద్యాపకులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు సైన్స్ యొక్క గొప్పతనాన్ని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ కాకుండా మన నిజ జీవితంలో ప్రతి నిమిషం సైన్స్‌తోన ముడిపడి ఉందని ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్, ప్రిన్సిపల్ వి.మంజుల అన్నారు. గాంధీ గ్లోబల్ ట్రస్టు అధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం సైన్స్ పెయిర్‌ను ప్రారంభించి తిలకించారు. విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి, పాఠశాల చైర్మన్ కెవిపి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు. అదే విదంగా గ్రీన్‌గ్రో పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ బండి వీణా అనిల్‌కుమార్‌రెడ్డి, డీన్ ఎల్.సతీష్‌రెడ్డి, ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు. స్థానిక ఎల్లంబావిలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో డ్రిప్ ఇరిగేషన్, వాటర్ రి సైక్లింగ్, రెయిన్ హార్వాస్టింగ్, హైడ్రో పవర్, గ్లోబర్ వామింగ్, మానవ శరీరంలోని భాగాల పనితీరు తదితరాలను ప్రదర్శించారు.

# 5నుంచి ఆమనగల్లు జాతర

## -పేరుగాంచిన పురాతన దేవాలయం

– వేములపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

కాకతీయ కాలంలో వెలసి భక్తులు కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారం చేసే నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించే జాతర ఈనెల 5 నుంచి 8వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున న్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన న్జ్యోతిర్మయి తెలిపారు. మంగళవారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జాతరల కంటే శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే జాతరను పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ఉత్సహాభరిత వాతావరణంలో క్రీడలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. జాతరలో పాల్గొనేందుకు ఉమ్మడి నల్లగొండ నుంచే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకుంటారు. శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించే స్వామి వారి కళ్యాణం భక్తజనుల సమక్షంలో అత్యంత వైభవంగా జరగనుంది. జాతరకు ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చే భక్తులు శివ...శివ...నామస్మరణ చేసుకుంటూ పెద్దఎత్తున నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమంలో పాల్గొని నిప్పులగుండం నుంచి నడుచుకుంటూ వెళ్లడం రామలింగేశ్వర స్వామిపై భక్తులకు ఉన్నటు వంటి భక్తిని, విశ్వసానిన తెలియజేస్తుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంతేకాదు నిర్వహించే కబడ్డీ, కోలాటం, ఎడ్లపందాలు, తదితర క్రీడలలో పాల్గొన్న విజేతలకు దేవాలయ పాలకవర్గం నగదు బహుమతులతో పాటు మెమెంటోలు అందజేయడం జరుగుతుంది. పార్వతి రామలింగేశ్వర దేవాలయంలో మూడు రోజులు



పాటు అంగరంగా వైభవంగా నిర వ్వహించే జాతరకు అవసరమైన అన్ని పనులను పూర్తిచేసి జాతర నాటికి ఆలయ ప్రాంగణంలో వసతులను సర్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గుట్ట పరిసర ప్రాంతం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను వేములపల్లి ఎస్ఐ శ్రీను ఆధ్వర య్యంలో జరుగుతున్నట్లు తెలిపారు. సూర్యాపేట, మిర్యాలగూడ ప్రాంతాల నుంచి ఆమనగల్లు జాతరకు వచ్చే భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ప్రతి ఐదు నిమిషాలకు ఒక బస్సు నడిపేలా ఆర్టీసి అధికారులను కోరడం జరిగిందన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వ ంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర మ్న్‌గా తన నియామకానికి సహకరించిన సల్కునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర మ్న్ గడ్డం సు ఫ్రదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పేరాల కృపాకర్‌రావుతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# నవవధువుకు రూ.6116 ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన గంజి వెంకన్న కుమార్తె గంజి పల్లవి వివాహా వేడుకలకు మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, గ్రామ పంచాయతీ సర ్పంచ్ కరుణాకర్‌రెడ్డి సతీసమేతంగా హాజరై నూతన వధువును ఆశీర్వందించారు. అనంతరం గ్రామ కళ్యాణలక్ష్మి కానుకగా చీర, రూ.6116నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ ్యక్షుడు జెర్రిపోతుల గిరిబాబుగౌడ్, నాయకులు కానుగు రాములు, బారి లింగయ్య, పందల రమణయ్య, పోతనబోయిన రేణుక, జెర్రిపోతుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణ అలవర్చుకోవాలి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని ప్రియా రైన్ సిమెంట్ పరిశ్రమ కాలనీలో గల ప్రియా ఎడ్యుకేషనల్ అకాడమీ పాఠశాలలో మంగళవారం జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం ప్రారంభ సభలో పరిశ్రమ జిఎం, ఆకాడమీ చైర్మన్ పోలంపల్లి గుర్రప్ప మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ అలవం్చుకోవాలని, శ్రద్ధ, పటు ్టదలతో చదివి విద్యారంగంలో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విదా ్యర్థుల సైన్స్ ఫేర్ ప్రదర్శనను తిలకించి విదా ్యర్థులను అభినందించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో అకాడమీ సెక్రటరీ ఎ హెచ్ .వెంకటేశ్వరరావు, శౌరిబాబుతోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా నిరూపించేదే సైన్స్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రతి విషయాన్ని శాస్రీ ్తయంగా నిరూపించేదే సైన్స్ అని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డిఅనా ్నరు. ఆయన మ ంగళవారం శ్రీఅంజలి ఇంగ్ ్లష్ మీడియం స్కూల్‌లో సైన్స్‌డే ను ప్రారంభించిన సందర్భంగా మా ట్లాడుతూ మానవ జీవన పరి ణామ క్రమంలో ఎన్నో కొత్త ఆ విష్కరణలు సైన్స్‌ద్వారా చేపట్టడం జరి గిందని, ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. చీకటిలో నుండి వెలుగులోకి తీసుకు వెళ్ల సాధనమే



సైన్స్‌అని పేర్కొనా ్నరు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్ ్స ప్రయోగాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు వీరాంజనేయులు, ఆదినారాయణ, యాకూబ్, రవీందర్‌రెడ్డి, నాగప్రసాద్, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, జనార్ధన్, ఉపేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్‌డే



తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల హైసూ ్కల్, మండలకేంద్రంలోని హైస్కూల్‌లో సైన్ ్సడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సైన్ ్సకి ్వజ్, సైన్ ్సరంగోలి, సైన్ ్సఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. వీటిలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు రూ.10వేల విలువగల గేమ్స్‌కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాకర్ ఆర్యన్ పాల్గొని మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రంగౌడ్ పెండ్లి రోజు స ందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగాలని, దేశ కీర్తి ప్రతిష్టలు కా పాడాలని, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. నేటి బాలలే రేపటి సైంటిస్టులు, ఇంజనీర్‌లని వారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్, లయ న్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు సోమేష్, రమేష్ నాయక్, ఉషా రాణి, హైసూ ్కల్ హెడ్‌మాస్టర్ శ్రావణ్‌కుమార్, మల్లయ్య, కదీర్‌పాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని రాఘువాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమరుగొముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార ్యక్రమంలో అవసరం ఉన్నవారు పరీక్షలు చేయించుకొని అద్దాలు, మందులు తీసుకోవాలనా ్నరు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డా.మల్లెల వందన, సిహెచ్‌వో బిచ్చునాయక్, ధరావత్ మహేష్, క్యాంప్ డాక్టర్‌సమతారాణి, రాజేందర్, సూపర్‌వైజర్ రామచంద్రు, సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి సరళ, రజిత, యశోద, ఎల్లేష్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన సదస్సు

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



భారత రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులపై మండలపరిధిలోని అమరవరం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఎస్ఐకట్ట వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని, కుల, మత,వర్గబేధాలు లేకుండా ఉండాలన్నారు. కుల వివక్ష లేని సమాజాన్ని రూపొందించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శిసైదులు, వార్డు మెంబర్లు, ఆశావర్కర్లు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**-యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్**

మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పేద గిరిజన కుటుంబంలో పుట్టి పట్టుదలతో ప్రజలకు సేవలందించేందుకు వైద్యవృత్తిని ఎంచుకొని ఉన్నత విద్యనభ్యసిస్తున్న ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వైధింపులకు గురి చేయడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని, అదే విధంగా నిందితుని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రపంచంలో స్త్రీలను గౌరవించే దేశం మన దేశం అలాంటి మన దేశంలో స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆయన వెంట షేక్ ఇమ్రాన్, సిద్దు నాయక్, సికిందర్, సతీష్‌నాయుడు, ఇమ్రాన్, చంటి, అశోక్, విజయ్, బాలాజీ, చిన్నరాజు, కిరణ్‌లున్నారు.

## విజ్ఞానం మానవ వికాసానికి దోహదపడుతుంది

త్రిపురారం,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మారుతున్న ఆధునిక సమాజంలో సైన్స్ మానవ వికాసానికి దోహదపడుతుందని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. భారతరత్న నోబెల్ బహుమతి గ్రహీత ప్రముఖ శాస్త్రవేత డాక్టర్ సివిరామన్ జయంతి సందర్భంగా స్థానిక లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ విజ్ఞానాన్ని పెంపొందించడంలో సైన్స్‌ను వినియోగించుకోవాలని, కొత్త ఆవిష్కరణలకు సైన్స్ ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సివిరామన్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ సైన్స్‌డే కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గోపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు నూతన ప్రాజెక్ట్‌లను రూపొందించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కందిమళ్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, దశరథనాయక్, మక్లానాయక్, పరమేశ్వరాచారి, నరేష్, అనంతలక్ష్మి, మానస, శ్రీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి అభివృద్ధికి కృషి చేస్తాం

**-చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్**

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ పద్మశాలీయుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ మంగళవారం నిర్వహించిన నాగార్జునసాగర్ పద్మశాలి సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు. సాగర్ శ్రీభక్త మార్కెండేయ స్వామి ఆలయం అభివృద్ధి భవనా ఋషి భద్రావతి దేవి కళ్యాణం ఆలయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నామని అన్నారు. అలాగే మార్చ్ 5వ తేదీన మహిళా వారోత్సవాల్లో భాగంగా పలు విభాగాలలో ప్రతిభ కవనబర్చిన మహిళలకు సన్మానం చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పరమేష్, ఉపాధ్యక్షులు పున్న రాములు, గంజి వెంకటేశ్వర్లు, మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు పోశం నాగరాజు, చేరుపల్లి నరేష్, అధికార ప్రతినిధి మల్లికార్జున పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని భీల్యానాయక్ తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫేర్‌ను నిర్వహించారు. ముందుగా సివి.రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిహెచ్.రాజేష్ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరు శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన సైన్స్ ఫేర్‌ను వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంశెట్టి వేణుగోపాల్, నర్మద, రమాదేవి, ఉపేందర్‌రెడ్డి, ఎస్.కె.మస్తాన్, సైదులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులుపాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని



శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

త్రిపురారం,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని లోక్యాతండా గ్రామంలో కంటివెలుగు 2వ విడత కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ ధనావత్ హన్మంతునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజయ్, శ్రీవన, సూపర్‌వైజర్ లలితాకుమారి, ఎఎన్ఎం నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ రాధ, ఆశాకార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## కసిరెడ్డి నరేష్‌కు మాతృవియోగం

త్రిపురారం,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ నియోజక వర్గ యూత్‌కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్ తల్లి కసిరెడ్డి కోటమ్మ మంగళవారం మృతి చెందింది. ఆయన కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కందూరు జైవీర్‌రెడ్డి పరామర్శించి ఆమె మృత దేహంపై పూల మాలలు నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, ఎంపిటిసి గట్టు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, గడ్డం సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి,సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ పివి శ్రీనివాస్‌లున్నారు.



## హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా దొంతగాని లక్ష్మమ్మ

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గంను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యవసాయమార్కెట్ శాఖ నుండి జివో విడుదలైంది. హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా దొంతగాని లక్ష్మమ్మ, వైస్ చైర్మన్‌గా ముడెం రామలింగారెడ్డి, డైరెక్టర్లుగా మాలోతు భక్యానాయక్, పిడమర్తి అంజయ్య, యరసాని రామనర్సమ్మ, ఎస్‌కె.దస్తగిరి, సూరంశెట్టి హనుమంతరావు, జనిగ వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర్లు,బుస్సా వెంకటయ్య, పెండెం వీరయ్య, నిమ్మల వెంకటేశ్వర్లు, ఎస్.మతీన్, కె.చెన్నారెడ్డిలను నియమించారు. త్వరలోనూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా సైన్స్‌దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలతో వారికి ఇష్టమై విషయంలో స్వతహాగా వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారు చేసుకొని పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సైన్స్ ఫేర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శాంతకుమారి, ఎస్ఐ వెంకటరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.భూపాల్‌రెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామాంజనేయులు, కార్యదర్శి సైదులు, సీఆర్‌పి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు టెండర్ బహిరంగవేలం

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కిరాణం, జనరల్ అండ్ ఫ్యాన్సీ, క్యాంటిన్ నిర్వహణ, పూలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకొనుటకు ఆలయ ప్రాంగణంలో మంగళవారం టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. దీనికి పర్యవేక్షణ అధికారిగా నల్లగొండ ఎండోమెంట్ సహాయ కమీషనర్ కె.మహేందర్‌కుమార్ ఆధ్వర్యంలో ఈవేలం పాట నిర్వహించారు. కోదాడకు చెందిన వేముల గోపి కొబ్బరిచిప్పలు పోగు చేసుకొనుటకు రూ.1లక్ష 53 వేలకు పాట దక్కించుకున్నారు. కిరాణం అండ్ జనరల్ అండ్ ఫ్యాన్సీ,క్యాంటిన్ నిర్వహణ, పూలు అమ్ముకొనుటకు సింగిల్ డిపాజిట్లు వచ్చినందున హైద్రాబాద్ దేవాదాయ కమీషనర్ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని, దీనిపై తుది నిర్ణయం వారే తీసుకుంటారని ఆలయఈవో సిరికొండ నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మార్కెట్ కమిటి చైర్మన్‌గా నాగండ్ల

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటి చైర్మన్‌గా నాగండ్ల శ్రీధర్ నియమితులయ్యారు. నాగండ్ల శ్రీధర్ గతంలో తెలుగుదేశం పార్టీలో మూడుసార్లు మండలపార్టీ అధ్యక్షునిగా, ఐదుసార్లు పట్టణ అధ్యక్షునిగా పని చేశారు. ఒకసారి ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నందున గమనించి హుజూర్‌నగర్ శాసన సభ్యులు సైదిరెడ్డి సహకారంతో చైర్మన్‌గా నియమితులయ్యారు. వైస్ చైర్మన్‌గా మండలంలోని తెలగరామయ్యగూడెం గ్రామానికి చెందిన సోమగాని మురళి నియమితులైనారు. ఆయన గతంలోపెంచికల్‌దిన్న సహకార సంఘం




చైర్మన్‌గా పని చేశారు. డైరెక్టర్‌లుగా ఎల్.నాగార్జున, బాణోతు బాలు, మహ్మద్ హమీద్‌రఫీక్, సిరికొండ పాపయ్య, నూకల రాంరెడ్డి, అందె లక్ష్మీనారాయణ, ఎలంచెరువు జాన్‌రెడ్డి, తుమ్మలూరి సైదిరెడ్డి, షేక్ సైదులు, గంట జ్యోతి, వజ్రపు సత్యనారాయణ, కొలిశెట్టి వినయ్‌కుమార్‌లు నియామకం కాగా వీరి నియామకంపట్ల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కనీస భద్రతలేని భవన నిర్మాణాల కార్మికులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



భవన నిర్మాణ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే కనీస భద్రత కూడా లేదని గొర్రెల, మేకలపెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు పని చేసే ప్రదేశాన్ని సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం నుండిఎలాంటి ప్రోత్సాహం లేక కనీస పని భద్రత లేక అనేక మంది కార్మికులు పని చేస్తున్న ప్రదేశంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. భవన కార్మికులకు ఐడెంటికార్డుతోపాటు జీవిత భీమా, మెడికల్ ఇన్సూరెన్స్, చనిపోయిన కార్మికునికి రూ.10లక్షల నష్టపరిహారం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు మాదిరిగా కార్మిక బంధు ప్రవేశపెట్టి అర్హులైన కార్మికులందరికీ ఇవ్వాలని, డబల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతికార్మికునికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన లింగయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా నాయకులు బిల్లి కొమరయ్య, గుండబోయిన సత్యనారాయణ, లింగమ్మ, రామచంద్రు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అహంకారంతో కెసిఆర్ ప్రభుత్వం

## - భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్

*తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం అహంకార ఆధిపత్య ధోరణి అవినీతితో పాలన సాగిస్తుందని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో కోట్లు అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన కెసిఆర్ ఆ డబ్బుతోనే ఓట్లు కొనుగోలు చేసి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇప్పటికీ ఆయా నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బు సంచులు, డప్పులను ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే తుంగతుర్తి నియోజకవర్గం మీదుగా మూడు జాతీయ రహదారులను తీసుకువచ్చానని తెలిపారు. అవినీతి అక్రమాలలో ర్యాంకింగ్ ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంటుందని చెప్పారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నట్లు కిందినుండి పైవరకు అవినీతి, అక్రమాలు, సాండ్, ల్యాండ్ దందా కొనసాగుతుందని చెప్పారు. బిజెపి చాపకింద నీరులా ప్రజల దగ్గరకు కార్నర్ మీటింగ్‌లతో కలుస్తూ ఇప్పటికే 60 వేల ఓట్లు పార్టీకి వచ్చే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఒకసారి అవకాశం కల్పించినట్లయితే కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలను బయటకుతీసి అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని చెప్పారు.



కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన కొన్ని జీవోలు 6 గంటల వరకే పరిమితి అయ్యాయని వాటిని బయటపెడితే ఎంతో మంది అక్రమాలు బయటపడతాయని చెప్పారు. దళిత బంధులో అనేక అక్రమాలు జరిగాయని ఆయన తెలిపారు. అవినీతి అక్రమాలు జరిగే చోటకే ఈడి, సిబిఐ అధికారులు వస్తారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు చేసే ఆరోపణలు సరికావన్నారు. విలేకరులసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ కడియం రామచంద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధి వై.దీన్‌దయాల్, ఎం.యాదగిరి, నాయకులు పల్లెపాక సాయిబాబా, రవి, శంకర్, బంగారాజు, మహేందర్, వెంకన్న, సాగర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



మండలంలోని ఎంపిపిఎస్ లింగగిరి పాఠశాలలో మంగళవారం విద్యార్థులచే స్వపరిపాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా, డిఈవోగా, ఆర్డీవోగా, ఎంఈవోగా, సర్పంచ్‌గా, హెచ్‌ఎంగా కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు

# ఇసుక దోపిడిని అరికట్టుద్దాం: ఏపూరి సోమన్న

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గంలో సహజ వనరులైన ఇసుక మాఫియాతో కాసుల వర్షం కురిపించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతూ ప్రజల అభివృద్ధిని పట్టించుకోని అసమర్ధ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వనరుల దోపీడీతో కుబేరులవుతూ ప్రజా సమస్యలను పక్కనపెట్టి లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో స్థానికులే పట్టం కట్టాలని స్థానిక సమస్యలు స్థానికులకే తెలుస్తాయని కిరాయికి వచ్చిన పరాయి వాళ్లకు సమస్యలు తెవ్వవని తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఏపూరి సోమన్న అన్నారు. నియోజకవర్గంలో వనరుల సంపద స్థానికులకే దక్కాలని అన్నారు. ఇసుక దోపిడిని, మాఫియాను అడ్డుకుని తీరుతాని అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఉద్యమ నాయకున్ని స్థానిక సమస్యలను ఎరిగినవాణిన నన్ను గుర్తించి తుంగతుర్తి అభ్యర్థిగా ప్రకటించిన తెలంగాణ వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా నిర్మాణమైరన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారాయిన, మిషన్ భగీరధ కమిషన్ పథకంగా మిగిలిందని, మిషన్ భగీరధ నీళ్లు ఎక్కడా,



ఎవరు తాగడం లేదని, గ్రామాల్లో ప్రైవేట్ సొంతంగా ఏర్పాటు చేసుకున్న వాటర్ ప్లాంట్ నీళ్లే ప్రజలు కొనుకున్ని తాగుతున్నారని ఏపూరి సోమన్న అన్నారు. చౌళ్లరామారంలో గూడెల్లి కృష్ణయ్య అంతక్రియల్లో పాల్గొన్ని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టిపి తుంగతుర్తి మండల అధ్యక్షులు పరమేష్, ఎర్ర అనుదీప్, అడ్డగూడూరు మండల అధ్యక్షులు మందుల రాము, సోషల్ మీడియా ఇన్చార్జి ఊడుగు మల్లేష్, దిలీప్, ప్రశాంత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మండలంలోని ఏపూర్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం దివీస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాల్లో సుమారు 212 మంది విద్యార్థులకు వైద్యులు శశిధర్ నేతృత్వంలో వైద్య బృందం వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దివీస్ యాజమాన్యం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సౌజన్యవతి, ఉపాధ్యాయులు దయాకర్, దివీస్ పరిశ్రమ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన సదస్సు

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులపై మండలపరిధిలోనిఅమరవరం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఎస్ఐకట్ట వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని, కుల, మత,వర్గబేధాలు లేకుండా ఉండాలన్నారు. కుల వివక్ష లేని సమాజాన్ని రూపొందించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శిసైదులు, వార్డు మెంబర్లు, ఆశావర్కర్లు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల వర్షిత ఎమర్జెన్సీ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌లో అరోగ్యశ్రీ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), వర్షితహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కూటాల రాంబాబు, కౌన్సిలర్లు ఇలియాస్, వంగాల నిరంజన్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు చేకూరి హన్మంతరావు, గ్రామీణ వైద్యుల, సుశ్రుత వైద్యుల సంఘం రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పొరేట్ అసుపత్రులు సేవా దృక ్పథంతో పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఫీజురియంబర్స్‌మెంట్, అన్ని రకాల ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఉన్నాయని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్గం రమేష్, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అమృతం సత్యం, వింజం శ్రీధర్, వర్షిత హాస్పిటల్ డాక్టర్లు మణిరత్నం, రత్నశ్రీతో పాటు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తో పాటు నేతి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సుశ్రత వైద్యుల సంఘం గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర,



జిల్లా, పట్టణ నాయకులు హన్మంతరావు, తన్నీరు సత్యనారాయణ, బంధనకంటి ద్రోణాచారి, హుస్సేన్, గోవర్ధన్, జానిమియాతో పాటు ప్రముఖ రైస్‌మిల్లర్స్ కర్నాటి లక్ష్మినారాయణ, కెమిస్ట్రి అండ్ డ్రగ్గిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి సభ్యులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చైర్మన్ భార్గవ్, వైస్‌చైర్మన్ కోటేశ్వర్‌రావు, రమేష్‌చౌదరి(అంబులెన్స్), గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు వర్షిత హాస్పిటల్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం విద్యార్థులపై ఉంది

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం విద్యార్థులపై ఉందని వీక్షణ పత్రిక సంపాదకులు ఎన్.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శాంతినికేతన్ డిగ్రీకళాశాలలో జ్యోతిహాస్పిటల్ వారి సహకారంతో ప్రజాసైన్స్ వేదిక, జనవిజ్ఞానవేదిక ప్రోగ్రెసివ్‌ఫోరం అధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగం అమలు తీరు-సవాళ్లు అనే సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజ్యాంగబద్దంగా ఏర్పడిన సంస్థలు తమ బాధ్యతలను విస్మరించి ప్రభుత్వాలకు అనుకూలంగా ఉంటున్నాయనే అనుమానం ప్రజలకు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి పి.మహేష్ -రూ.8వేలు, (విజేతడిగ్రీకళాశాల), కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున చందన(విజేతకళాశాల), అకాంక్ష(హాసితకళాశాల, వినీత శాతినికేతన్ కళాశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. పాల్గొన్న విద్యార్థులందరికి విలువైన పుస్తకాలు, సర్టిఫికెట్లు ప్రధానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్‌వేదిక నాయకులు కొండల్‌రెడ్డి, కందుకూరు



సుదర్శన్, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి అమరయ్య, విద్యావంతులవేదిక జాతీయ నాయకులు అంబటి నాగయ్య, రాష్ట్రకార్యదర్శి డిఎస్ఎన్అర్ కృష్ణ, రాష్ట్ర నాయకులు హరికృష్ణ, ప్రోగ్రెసివ్‌ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్, జ్వాలా, డాక్టర్ సాహితి, బిక్షమయ్య, డాక్టర్ రాజు, శాంతికేతన్ కళాశాల ఇంచార్జి కోల శ్రీనివాస్, వివిధ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

కంటి వెలుగు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. శరీర భాగాలలో కళ్లు అతిముఖ్యమైనవని వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. చింతపల్లి మండలం పిహెచ్‌సి పరిధిలో ఇప్పటివరకు రెండు కంటివెలుగు కేంద్రాలలో 6510మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, 822మందికి కళ్లజోళ్లు అందించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా 756మందికోసం కళ్లఅద్దాలను ఆర్డర్ చేయగా, వాటిలో 155 కళ్ల అద్దాలు వచ్చాయని, అందులో 137 జోళ్లను అందించడం జరిగిందని తెలిపారు. బుధవారం నుండి వెంకటంపేట(తీదేడు) గ్రామంలో కంటివెలుగు శిభిరం ప్రారంభిస్తున్నామని, మరొక కంటివెలుగు టీం మాల్ పట్టణ కేంద్రం గోడకొండ్లలో కొనసాగుతుందని డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కంటివెలుగులో 3392మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 470మందికి కళ్లజోళ్లను అందించామని ,



307మందికి కళ్లజోళ్లకు ఆర్డర్ ఇవ్వగా 2మాత్రమే వచ్చాయని, వాటిని పంపిణి చేయడం జరిగిందని ,మాల్ పిహెచ్‌సి కంటివెలుగు శిభిరం ప్రస్తుతం కుర్మేడ్ గ్రామంలో కొనసాగుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాల్ పిహెచ్‌సి వైద్యాధికారి వంశి కృష్ణ తెలిపారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యం

చింతపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యమని చింతపల్లి మండల ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ అన్నారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అర్హతకోసం షోటోకాన్ 8 ఆధ్వర్యంలో జాకీ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన 27మంది కస్తూర్బా హాస్టల్ విద్యార్థినిలకు మెడల్స్, సర్టిఫికెట్‌లు, బహుమతులను ఎంపిపి అందజేశారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు ఆత్యరక్షణగా కరాటే ఉపయోగపడుతుందని, ప్రతి ఆడపిల్ల కరాటే నేర్చుకోవాలని తమని తాము సమాజంలో దాడులనుండి కాపాడుకోవడానికి ఇది దోహదం చేస్తుందని, ఆత్యస్థైర్యంతో ముందుకు వెళ్లవచ్చని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. మహిళల బధ్రత కోసం ప్రభుత్వం షీటీంలను



ఏర్పాటు చేసిందని అన్నారు. కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ఎంఈఓ గురువారావు, ఎస్ఓ వాసవి, పిఈటి వరలక్ష్మి, కరాటే మాస్టర్ సురేష్, ,సిమర్ల శ్రీను యాదవ్, ఆరెకంటి మురళి, ఉపాద్యాయురాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

అడవిదేవులపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



పార్టీకోసం పనిచేసేవారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో రోడునడ ప్రమాదంలో మరణించిన అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లి గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్వర్లుకు మంజూరైన 2లక్షల విలువగల ప్రమాదభీమా చెక్కును కుటుంబ సభ్యులకు మంగళవారం ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కార్యక్తలకు అండగా ఉంటుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని అన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ముఖ్యం అని మండల ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలానికి చెందిన రెయిన్‌బో, సాంస్కృతి, నాగార్జున పాఠశాలలకు చెందిన 12మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కరాటేలో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, వారికి ఎంపిపి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ముఖ్యమని, విద్యార్థులు ఆటలు, చదువుతో పాటు ఇతర క్రీడలలో రాణించాలని అన్నారు. కరాటేలో శిక్షణ ఇచ్చిన కోచ్ సురేష్‌ను ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి జగన్‌నాయక్, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ దినోత్సవ వేడుకలు



కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివిరామన్ చిత్రపటానికి కరస్పాడెంట్ సిఎం ఆనంద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సివి రామన్‌గురించి విద్యార్థులకు వివరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన సూర్య కుటుంబం, డ్రిప్ ఇరిగేషన్, రొటేషన్, ప్రపంచంలో ఏడు అద్భుతాలు, గుండె పనిచేసే విధానం, పవనశక్తి, తదితర కృత్యాలతో తమ ప్రతిభను కనబరిచారు. అనంతరం ఫోన్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను నాటక రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ సుల్తానా, బాలయ్య , ప్రత్యుష, శైలజ, నాగమణి, సువర్ణ, ఉమా వర్ణిక, దీపిక, శోభారాణి, అశ్విత, నికిత, రాధిక, సుజాత, విజయలక్ష్మి, హీనా, సరస్వతి, మాధవి, ధనమ్మ, ధనలక్ష్మి, నిరీక్షణ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించి దేశఅభివృద్ధికి తోడ్పడాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావుఅన్నారు.మంగళవారం సర్ సివిరామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సమాజంలో ప్రజలు ఎదుర్కొనే సవాళ్ళనే పరిశోధనా అంశాలుగా స్వీకరించి శోధించి మాన వాళికి ఉపయుక్తమైన ఆవిష్కరణలతో ముందుకు రావాలని సూచించారు.అత్యధిక యువ జనాభా కలిగిన భారతదేశం అదే రతీలో పెక్కుమంది శాస్రవేత్తలను సైతం ప్రపంచానికి అందించాల్సి ఉందని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరూ వారి



సమయంలో, సంపాదనలో కొంత పరిశోధనలకు వెచ్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాలక్రమేనా మాన వాళికి ఎదురవుతున్న సవాళ్ళను సైన్సు పరిష్కరించి మనుగడకు దోహదకారి అయిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, డా॥డి.రమేష్, డా॥వచ్చిందర్, డా॥భిక్ష మయ్య, డా॥రమేష్, డా॥ రామ్‌చందర్ తదితర అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మేరి మదర్ ఆఫ్ హోప్ హైస్కూల్‌ను సీజ్ చేయాలని ఏడికి వినతి

*నాగారం 28 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న మేరి మదర్ ఆఫ్ హోప్ హైస్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి పరీక్ష,కంప్యూటర్ పాఠ్య పుస్తకాల పేరుతో పాఠశాల యాజ మాన్యం దోపిడికి పాల్పడుతుందని పాఠశాల అనుమతిని రద్దు చేసి సీజ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మంగళవారం జిల్లా విద్యాశాఖ ఏడి శైలజకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేరి మదర్ పాఠశాల యజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద నుండి అధిక మొత్తంలో వసూలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, టై,షూలు అమ్ముతున్నారని పలుమార్లు మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన జిల్లా యంత్రాంగం స్పందించి పాఠశాల గుర్తింపును రద్దు చేయకపోతే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు పిడమర్తి భరత్, కేశబోయిన వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

*నాగారం 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పసూనూరు మోడల్ స్కూల్, డి.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారు చేసి ప్రయోగం చేసి చూపించారు. విద్యార్థినీలు మానవ అయవవాల చిత్రపటాలను ముగ్గుల ద్వారా గీసి చూపించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు.అనంతరం పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.41.34 లక్షలు

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించగా రూ.41,34,313 ఆదాయం సమకూరింది. డిసెంబర్ 9, 2022 నుండి ఫిబ్రవరి 28 2023 వరకు 81 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 75 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోల 420 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఇట్టి లెక్కింపు కార్యక్రమంలో దేవదాయశాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, సభ్యులు పద్మ, శ్రీనివాస్, రవీందర్, సురేందర్, రవి, రమ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం 28 ప్రభాతవార్త*



ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పేరాల సరిత యాదగిరి అన్నారు. మంగళవారం నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే నివారణ మాత్రలను గొర్రెల, మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నివారణ మాత్రలు వేయడం వలన గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా బలంగా పెరుగుతాయని దీని ద్వారా సంతానోత్పత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా 3646 గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి బత్తుల రవి, ఎల్ఎస్‌ఏ మురళీ, మధుసుదన్, గొర్రెల, మేకల కాపరులు వెంకటేష్, వెంకన్న, వీరయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఎత్తివేస్తే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం: బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్టలోని ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను యధావిధిగా కొనసాగించాలని మంగళవారం బంద్‌లో పాల్గొన్న బీర్ల అయిలయ్య హెచ్చరించారు. యదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఉన్న స్థలంలోనే బస్‌స్టాండ్‌ను కొనసాగించాలని పిలుపునిచ్చిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య మాట్లాడారు. బస్‌స్టాండ్ కోసం అఖిలపక్షం తరపున ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని, మంగళవారం అన్ని పార్టీల వారు అన్నీ షాపుల వారు ఈ బందు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తే బ్రతుకులు మారుతాయని అనుకుంటే ఇప్పుడు వారి పరిస్థితి పూర్తిగా దీనంగా మారిందని అన్నారు. ఇక్కడ ఉన్న బస్‌స్టాండ్ ఎతితవేస్తే పక్కన ఉన్న చిన్న చిన్న షాపులు, లాడ్జీలు, షాపుల వారికి జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికే అభివృద్ధి పేరు మీద పూర్తిగా నష్టపోతున్నారాని, అందుకే అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, మంగళవారం షాపులు బంద్ చేసి నిరసన తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. లేదంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని బీర్ల అయిలయ్య అన్నారు.

## రైతు బలవన్మరణం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నార్కట్‌పల్లి మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారు స్వామి తండ్రి వెంకులు (37) ముదిరాజ్ కులానికి చెందిన వారు తమ వ్యవసాయ బావి వద్ద సాగు చేసుకుంటూ వ్యవసాయ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు.పంట సరిగా రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి గురించి తెలిసిన వాళ్ళ దగ్గర తెచ్చిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపంతో సోమవారం తన వ్యవసాయ బావి వద్ద గుడిపాల ఆకు దంచి తిన్నాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుని భార్య బండారి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాకృష్ణ తెలిపారు.

## దోషికి శిక్ష ఖరారు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

దొంగతనానికి పాల్పడిన దోషికి విచారణ అనంతరం కోర్టులో శిక్ష ఖరారు అయ్యింది.స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నెమ్మాని గ్రామంలో కేమ పరమేశం తండ్రి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో 2021 నవంబర్ లో దొంగతనం జరుగగా తన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితుడైన షేక్ యామిన్ అలియాస్ సమీర్ అలియాస్ మజీద్ అలియాస్ గోపి తండ్రి షేక్ హైదర్(39) నివాసం ఎలికట్టె, షాద్ నగర్ మండలం రంగారెడ్డి జిల్లా, స్వస్థలం చిల్కవాడగట్టు జగిత్యాల జిల్లా అను అతనిని నిందితునిగా విచారణ జరిపి ఎస్‌పిఎల్ జెఎఫ్‌సిఎమ్ (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నేరాలు)కోర్టులో ప్రవేశ పెట్టగా కోర్టు మెజిస్ట్రేట్ శ్రీవాణి సాక్షులను విచారించగా నేరం ఋజువు కావడంతో నేరస్థునికి 1 సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెలువడించినట్లు ఆయన తెలిపారు.దర్యాప్తు అధికారి బి.రామకృష్ణ స్థానిక ఎస్సై, హేమలత,కోర్టు కానిస్టేబుల్ ఎం.శ్రీను తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రతి ఇంటి వెలుగు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు ప్రతి ఇంటి వెలుగని బ్రాహ్మణ వెల్లెంల గ్రామ సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి అన్నారు.కంటి వెలుగు కార్యక్రమం రెండవ విడతలో భాగంగా మంగళవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మండల ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో భజనల్లో పాల్గొన్న గాయత్రీ భజన మండలి బృందం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం గాయత్రి భజన మండలి ఆధ్వర్యంలో భజనలు చేశారు. భజనలతో ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ భజన మండలి అధ్యక్షురాలు రచ్చ లక్ష్మిబాయి, రచ్చ స్వరూప, రచ్చ హేమలత, చిన్నం భవానీ, వంగారి లలిత, బాబ్బురి ధనలక్ష్మి, పుల్గం తులసిభాయి, ఎక్కలదేవి నీరజ, ముదిగొండ జ్యోతి, ఎక్కలడేవి కవిత, నల్ల ఉమారాని, భువనగిరి పద్మ, బతిని వినోద, కోట సత్యవాణి, కైరంకొంద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## ప్రజా సంక్షేమం కోసంమేపనిచేస్తున్నాం
## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

<u>*చందంపేట,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*</u>
గ్రామాలలో బిటి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలంలోని రూ.187.23తో చేపటనున్న బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.కంబాలపల్లి ఆర్అండ్ బి రోడ్డునుండి అచ్చంపేట పట్టివరకు వయా చందంపేట మీదుగా చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీనుండి మండలకేంద్రానికి వచ్చే రోడ్లను బిటి రోడ్లుగా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనంతరం ఊరు మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చందంపేట గ్రామంలో రూ. 2కోట్ల 52లక్షల 53వేల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయనకు ఘన స్వాగతం పలికారు.చందంపేట,నేరేడుగొమ్ము మండలాలను సస్యశామలం చేసేందుకు అంబ భవాని , పొగిళ్ల, కంబాలపల్లి లిఫ్టులు మంజూరుచేయడం జరిగిందని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని,దేశంలో ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాల తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్లు రవీంద్రకుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ గోసుల కవిత అనంతగిరి, రైతు బంధుఅధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, రమావత్ మోహన్‌కృష్ణ, ఎంపిడివో





రాములునాయక్, కేతావత్ లక్ష్మణ్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ,బొల్లు రమాకృష్ణ, బొడ్డికూర మహాలక్ష్మయ్య, జక్కుల మున్నయ్య, గంగిడి కొండల్ రెడ్డి, కేతావత్ పాపానాయక్, లోకసాని నారాయణరెడ్డి,గోసుల శివ ,దేవా,మహేష్,ఎంఈవ ఓ సౌమ్యనాయక్, పంచాయితీరాజ్,ఏఈ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శంకర్, రమేష్, గ్రామ అధ్యక్షుడు నవిద్, జబ్బు శ్రీశైలం, బలవద్దిరాజ్,సోను,శ్రీశైలం, నర్సింహ, షాహిత్ ఇర్ఫాన్,వాసు, రవి, హరికృష్ణ, రాములు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతిలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి.

<u>*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*</u>
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అన్ని జి.పి. లలో ఉపాధి హామీ పనులు గుర్తించి ప్రారంభించాలని ప్రతి గ్రామపంచాయతికి 100 మందికి తక్కువ కాకుండ కూలీలు పనికి హాజరయ్యేలా తగు చర్యలు గైకొనాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు అధనపు ప్రోగ్రాం అధికారులతో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ప్రాపర్టీటాక్స్ కలెక్షన్, సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణంలు ఏర్పాటు, తెలంగాణకు హరితహారం, బృహత్‌పల్లె ప్రకృతి వనాలపనులు, సిసి రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించినారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ మొబిలైజేషన్‌లో తక్కువ ఉన్న మండలాలు వచ్చే వారం లోపు పురోగతి సాధించాలని లేనిచో శాఖాపరమైన చర్యలు గైకొనబడునని ఆమె హెచ్చరించారు. ఇ.జి.యస్. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామపంచాయితీలో లేబర్ మీటింగ్స్ ఏర్పాటు చేసి ఏ పనులు చేయాలి, ఎన్ని గంటలు చేయాలి, ఎన్ని గంటలు పని చేస్తే ఎంత పని చేస్తే పూర్తి వేతనం (రూ.257) వస్తుంది, ఎన్‌యంయంఎస్ హాజరుపై కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. మన ఊరు మన బడి ప్రోగ్రాంలో ఇ.జి.యస్‌కు సంబంధించిన పనులు త్వరగా పూర్తి



చేయాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయితీ, ఆవాసాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలు ఏర్పాటు గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణంలకు లభించిన చోట పనులు వెంటనే వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలు ఏపుగా పెరగడానికి జీవామృతం తయారు చేసి మొక్కలకు పిచికారీ చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్ వసూలు చేసి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని, వసూలుచేసిన ట్యాక్స్ లైబ్రరీ సెస్ 8శాతం జమ చేయాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన టైలర్స్‌డే వేడుక

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం

<u>*నకిరేకల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:*</u>
టైలర్స్ డే పురస్కరించుకొని మేరు కులస్థుల ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి శరీర ఆకృతికి తగట్టు అందంగా బట్టలు కుట్టి సమాజంలో గౌరవాన్ని హుందాతనాన్ని పెంచేది కేవలం మేరు కులవృత్తిదారులు మాత్రమే అనే విషయాన్ని మరిచిపోరాదు. టైలర్ షాపులో కుట్టించే బట్టలు శరీర ఆకృతి తగట్టు అందగా ఉండడమే కాకుండా దీర్ఘకాలం మన్నికగా ఉండి, ఎన్నిసార్లు ఉతికిన పాడవకుండా ఉండడం ప్రత్యేకత. నావంతు సహకారంగా గ్లోబలైజేషన్‌లో భాగంగా మల్టీ బ్రాండెడ్ కంపెనీలను ఆహ్వానించి కులవృత్తులపై ఆధారపడ్డ కార్మికులకు ఆధునిక పనిముట్లను అందజేసి వారికి ట్రైనింగ్ ద్వారా నెల నెలకు తన స్వంతంగా ఉపకార వేతనాలను అందజేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మేరు కులస్థులు, టైలర్స్ షాపు యజమానులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

<u>*ఆలేరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*</u>



మెడికో ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో వైద్య కళాశాలలో జరుగుతున్న ర్యాగింగ్‌లను అరికట్టాలని పట్టణ కేంద్రంలో ఆలేరు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో క్యాండిల్‌లతో సోమవారం నిరసన చేపట్టి నివాళులర్పించారు. అనంతరం యువజన నాయకుడు ఉట్కూర్ సురేస్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థిని మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్, మండల పార్టీ అద్యక్షులు కోంద్రోజు వెంకటేశ్వర రాజు, యూత్ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ కాంద్రాజు శివశంకర్, అంగిడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్,
నల్గొండ క్రైం, మునుగోడు,
మునుగోడు రూరల్.
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364